ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 31, జనవరి 2026 16 పేజీలు





# 117@923

ఖమ్మం జిల్లాలో 117 వార్డులకుగాను 923 నామినేషన్లు దాఖలు



2వ పేజీలో...

## ముగిసిన నామినేషన్ల పర్వం

ముున్సిపల్ ఎన్నికలలో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల దాఖలు ప్రక్రియ శుక్రవారం తో ముగిసింది. నామినేషన్ల దాఖలకు శుక్రవారం చివరి రోజు కావడంతో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలకు బారులు తీరారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లను స్వీకరించాల్సిన అధికారులు ఆ సమయంలోగా నామినేషన్ కేంద్రాలల్లోకి వచ్చిన వారి నామినేషన్లను రాత్రి అయిన ప్పటికీ స్వీకరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం కార్పొరేషన్ లో అనేక డివిజన్లో నామినేషన్ దాఖలు చేయడానికి వచ్చిన అభ్యర్థుల నుండి రాత్రి 8 గంటల వరకు కూడా పత్రాలను అధికారులు తీసుకున్నారు. అదేవిధంగా ఇల్లం దు మున్సిపాలిటీలో కూడా సాయంత్రం ఏడు గంటల వరకు నామి నేషన్లను దాఖలు చేయ డం జరిగింది.. ఖమ్మం జిల్లాలో మధిర, వైరా, సత్తుపల్లి, కల్లూ రు, ఏదులాపురం మున్సిపాలి టీలలో మొత్తం 117 వార్డుల గాను 923 నామినేషన్లు దాఖల య్యాయి. వీటిలో ఏదులాపురం మున్సిపా లిటీలోని 32 వార్డుల గాను 241 నామినేషన్లు, కల్లూరు లో 20 వార్డులకు గాను 159, సత్తుపల్లిలో 23 వార్డుల గాను 155 మధిరలో 22 వార్డులు గాను 178 వైరాలో 20 వార్డులకు గాను 190 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

**పోటా పోటీగా నామినేషన్లు దాఖలు చేసినా వివిధ పార్టీల అభ్యర్థులు**

**కొత్తగూడెం, ఇల్లందులో రాత్రి వరకు కొనసాగిన నామినేషన్ల ప్రక్రియ**

### ఒకవైపు నామినేషన్లు మరోవైపు పొత్తుల చర్చలు...

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలు ఒక కార్పొరేషన్ కు ఎన్నికలు జరుగుతుండగా పలు రాజకీయ పార్టీల మధ్య పొత్తులు తుది దేశపు చేరుకోలేదు. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ తో సిపిఐ కథ కొన్ని రోజుల నుండి జరుగుతున్న చర్చలు నామినేషన్ల చివరి రోజు నాటికి కూడా ఒక కొలిక్కి రాలేదు. దీనివలన ఆ పార్టీ అవిభక్త ఖమ్మం జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలు, కొత్తగూడెం కార్పొరేషన్ లో విడిగానే నామినేషన్లు దాఖలు చేసింది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సైతం అన్ని మున్సిపాలిటీలలో సింగిల్గానే తమ అభ్యర్థులతో నామినేషన్లను దాఖలు చేయించారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలలో టిఆర్ఎస్ సీపీఎం తో కలిసి పోటీ చేస్తుంది.

ఒక కొత్తగూడెం మినహా అన్ని మున్సిపాలిటీలలో సిపిఎం బిఆర్ఎస్ తో సీట్ల సర్దుబాటు చేసుకున్నారు. ఈ మేరకు ఆ రెండు పార్టీలు కలిసికట్టుగా ఆ పార్టీలకు కేటాయించిన వార్డులలో నామినేషన్లు దాఖలు చేశారు. జిల్లాలో నామమాత్రంగా ఉన్న తెలుగుదేశం అనేకచోట్ల కాంగ్రెస్కు మద్దతు ఇస్తూ అక్కడక్కడ ఆ పార్టీ సైతం తమ అభ్యర్థులను రంగంలోకి దించింది. జిల్లాలో పలు మున్సిపాలిటీలలో బిజెపి ఒంటరిగానే బరిలోకి నిలుస్తుంది ఈ మేరకు ఆ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.



2వ పేజీలో...

సత్తుపల్లి, ప్రభాతవార్త : రాజు తలుచుకుంటే దెబ్బలు కొదవఅన్నట్లు రెవెన్యూ వారు తలుసుకుంటే ఆ భూమి ఈ భూమి అని కాకుండా ఏకంగా గ్రామ రాసి భూమికి పాస్ పుస్తకాలు ఇవ్వ డంతో రెవెన్యూ వారి తప్పిదాలకు గ్రామ స్తులు, పాస్ పుస్తకాలు పొందిన వారి మధ్య ఈ భూ వివాదం చెలరేగుతుంది.

# కుంచమర్తిలో చెలరేగుతున్న.. భూ వివాదం

**గ్రామస్తులు మధ్య చిచ్చుపెట్టిన రెవెన్యూ**

**గ్రామ రాసిపై సొసైటీ పోరాటం**

నియోజకవర్గ పరిధిలోని ఏంసూరు మండలం కుంచ పర్తి గ్రామంలోని 1958 సంవత్సరంలో 12 మంది ఆనాటి పట్వారి అయిన గొట్టిపర్తి వెంకటేశ్వర్లు వారి బ్రదర్స్ వద్ద 90 ఎకరాలు పైగా కొనుగోలు చేసి 1963 వరకు రెవిన్యూ రికార్డులో కొనసాగుతూ వచ్చారు. పూర్వం తాత ముత్తాతల నుంచి వస్తున్న ఈ భూమిని నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ సర్దార్



2వ పేజీలో...

భోజ్యా తండా ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని 18 మంది

# విద్యార్థులకు అస్వస్థత

- వికటించిన మధ్యాహ్న భోజనం...?
- వాంతులు, కడుపునొప్పితో కుప్ప కూలిన విద్యార్థులు..
- ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు.. చికిత్స అందిస్తున్న వైద్యులు
- విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే
- మెరుగైన వైద్యసాయాన్ని అందించాలి వైద్యులకు దిశానిర్దేశం
- పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తా : ప్రధానోపాధ్యాయుణ్ణి సస్పెండ్ చేసిన డీఈవో
- మధ్యాహ్నం భోజనం తినడం వల్లనేనని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపణ

**ప్రధానోపాధ్యాయుని నిర్లక్ష్యం.. సస్పెండ్..?**

కొణిజర్ల జనవరి 30 ప్రభాతవార్త : ప్రభుత్వ బడుల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన

# 117@923

**(మొదటి పేజీ తరువాయి..)**

### నేడు పరిశీలన

వివిధ మున్సిపాలిటీలలో పలు పార్టీలకు చెందిన అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను శనివారం అధికారులు పరిశీలించనున్నారు. ఎన్నికల నిబంధనలకు లోబడి నామినేషన్ పత్రాలకు జత చేయాల్సిన పత్రాలు సరిగా ఉన్నాయా లేవా నామినేషన్ ఫారం ను సక్రమంగా నింపారా లేదా తదితర వివరాలను అధికారులు పరిశీలించనున్నారు.

### ఏదులాపురంలో 32 వార్డులకు 241 నామినేషన్లు దాఖలు...

హేదులాపురం మున్సిపాలిటీలోని 32 వార్డులకు మొత్తం 241 నామినేషన్లు దాఖలు అయ్యాయి వీటిలో బీఎస్పీ 3 బిజెపి 28 సిపిఎం 28 కాంగ్రెస్ 82 బిఆర్ఎస్ 52 తెలుగుదేశం రెండు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒకటి ఇతరులు 45 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. అయితే ఈ మున్సిపాలిటీలో కాంగ్రెస్ సిపిఐ పార్టీలు వేరువేరుగా నామినేషన్లు దాఖలు చేయగా టిఆర్ఎస్ సీపీఎం పార్టీలు కలిసికట్టుగా తమ అభ్యర్థులను రంగంలోకి దించారు .. ఇల్లందులో 24 వార్డులకు 319 నామినేషన్లు దాఖలు ఇల్లందు మున్సిపాలిటీలో గల 24 వార్డుల గాను 319 నామినేషన్లు దాఖలు అయ్యాయి. వీరిలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన 109 మంది అభ్యర్థులు, కాంగ్రెస్ 98, బిజెపి 24, బీఎస్పీ 5, న్యూ డెమోక్రసీ 16, సిపిఎం సిపిఐ 16, ఇతరులు 51 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.

### " సత్తుపల్లిలో 23 వార్డులకు 155 నామినేషన్‌లు దాఖలు

సత్తుపల్లి మున్సిపాలిటీలో గల 23 వార్డులకు 154 నామినేషన్‌లనఉ 124 మంది అభ్యర్థులు దాఖలు చేశారు. ఈ నెల 28 నుండి నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభం కాగ శుక్రవారంతో ముగిసింది.. తొలిరోజు నామినేషన్‌లు ఏ ఒక్కరు దాఖలు చేయలేదు. రెండవ రోజు 62 మంది నామినేషన్‌లు దాఖలు చేయగా చివరిరోజు 92 నామినేషన్‌లు దాఖలు అయ్యాయి.. ఈ మున్సిపాలిటీలో బిఆర్ఎస్, సీపీఎం, తెలుగుదేశం, కాంగెస్, సీపీఐ, బిజేపి, పార్టీలు పోటీ చేస్తున్నాయి.. ఈ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 మంది అభ్యర్దులు నామినేషన్‌లు దాఖలు చేయగా బిఆర్ఎస్ నుండి 54 మంది, బిజేపికి చెందిన వారు 24 మంది, సీపీఎం నుండి1, తెలుగుదేశం నుండి ఒక్కరు, ఇండిపెండెంట్‌లు 15 మంది అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేయగా మరో 9 మంది కాంగెస్, బిఆర్ఎస్‌కఉ చెందిన రెబల్ అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేశారు.

### "కల్లూరు లో 20 వార్డులకు 159 నామినేషన్‌లు...

కల్లూరు మున్సిపాలిటీలో గల 20 వార్డులకు 159 మంది అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేశారు. వీరిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 61 మంది అభ్యర్దులు నామినేషన్‌లు దాఖలు చేయగా బిఆర్ఎస్ నుండి 64 మంది, సీపీఎం ఒక్కరు, బిజేపికి చెందిన వారు 14, జనసేన 3, బిఎస్పీ 10, ఇండిపెండెంట్‌లు 8 మంది అభ్యర్థులు ఉన్నారు. కాగ ఈ మున్సిపాలిటీలో బిఆర్ఎస్, సీపీఎం, తెలుగుదేశం ఎపార్టీలు కలిసి పోటీ చేస్తుండగా కాంగెస్, సీపీఐ పార్టీలు ఒంటరిగా పోటీ చేస్తున్నాయి.

### మధిరలో 22 వార్డులకు 178 నామినేషన్‌లు దాఖలు

మధిర మునన్సిపాలిటీలో గల 22 వార్డులకు గాను 178 నామినేషన్‌లు అయ్యాయి. వీటిలో బిజేపి చెందిన అభ్యర్థులు 21 మంది, సీపీఎం నుండి 9, కాంగ్రెస్ నుండి 86, బిఆర్ఎస్ 40, తెలుగుదేశం 9, ఇతరులు 13 మంది ఉన్నారు. ఈ మునన్సిపాలిటీలో బిఆర్ఎస్, సీపీఎం పార్టీలు కలిసి పోటీ చేస్తుండగా కాంగ్రెస్, సీపీఐ పార్టీలు వేరు వేరుగా పోటీ చేస్తున్నారు. అదేవిధంగా ఇతర పార్టీలు కూడా రంగంలో ఉన్నారు.

### 'వైరాలో 20 వార్డులకు 190 నామినేషన్‌లు దాఖలు

వైరా మున్సిపాలిటీలో గల 20 వార్డులకు గానఉ 190 నామినేషన్‌లను 156 మంది అభ్యర్థులు దాఖలు చేశారు. వీరిలోబిజేపి చెందిన అభ్యర్దులు 21 మంది, సీపీఎం నుండి 8, కాంగెస్ నుండి 92, బిఆర్ఎస్ 42, ఇతరులు27 మంది ఉన్నారు. ఈ మునన్సిపాలిటీలో బిఆర్ఎస్, సీపీఎం పార్టీలు కలిసి పోటీ చేస్తుండగా కాంగ్రెస్, సీపీఐ పార్టీలు వేరు వేరుగా పోటీ చేస్తున్నారు. అదేవిధంగా ఇతర పార్టీలు కూడా రంగంలో ఉన్నారు.

### అశ్వరావుపేటలో 22 వార్డులకు 146 నామినేషన్లు దాఖలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేట మున్సిపాలిటీలో గల 22 వార్డుల గాను 146 నామినేషన్లు దాఖలు అయ్యాయి. వీటిలో బిజెపి 16 సిపిఎం మూడు కాంగ్రెస్ 48 బి ఆర్ ఎస్ 50, ఇతరులు 29 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు

# కుంచపర్తిలో చెలరేగుతున్నగుతున్న భూ వివాదం

**(మొదటి పేజీ తరువాయి..)**

జలగం వెంగళరావు సమయంలో కొనుగోలు చేసిన 90 ఎకరాలపైగా భూమిని గ్రామ రాశి కింద ఆనాడు గ్రామానికిఉపయోగించుకోవాలని తీర్మానాలు చేయటం జరిగింది. భూములు విలువలు క్రమేపి పెరుగుతూ రావడంతో నాటి పటేల్ పట్వారిలు ఇట్టి భూములు పై రికార్డులలో వేరే వారి పేర్లు నమోదు చేయటంతో అప్పటినుండి ఇట్టి భూమిపై గ్రామస్తుల్లో ఆందోళన నెలకొంది. భూమి కొన్న 12 మంది గ్రామానికి చెందిన వ్యక్తులు నాటి పట్వారి వెంకటేశ్వరరావు దగ్గర కొనుగోలు చేసిన భూమిని గ్రామ అవసరాల కోసం గ్రామ రాసిగా తీర్మానం చేసి ఇచ్చిన దాన్ని కేవలం కొంతమంది వ్యక్తుల పేర్ల రికార్డులలో నమో చేయటం వల్ల ఆగ్రహించి భూమిని కొనుగోలు చేసిన వారితో పాటు గ్రామస్తులు కలిసి ఇట్టి భూమిస్వాధీనం చేసుకోవటానికి ఆందోళన బాట పట్టారు .

### భూమికోసం సొసైటీగా ఏర్పడిన గ్రామస్తులు....

కుంచపర్తి రెవెన్యూ పరిధిలోని 90, 91 ,93 ,94, సర్వే నెంబర్లలో గ్రామ రాసి భూమితో పాటు ప్రభుత్వ భూమి మొత్తం 163 ఎకరాల లో కొంత భూమి కొందరు బలవంతులకు నాటి రెవెన్యూ అధికారులు కాసులకి కక్కుర్తి పడి నిబంధనలకు తూట్లు పొడిచి భూ హక్కులు కల్పించడంతో గ్రామస్తులు ఈ అక్రమాలను జిల్లా కలెక్టర్ దృష్టికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ భూములకు సంబంధించిన వివరాలు ప్రభాతవార్త సేకరించటంతో పాటు గత రెండు రోజులుగా ప్రచురించడం జరుగుతుంది. గ్రామ రాశి భూమిని సాధించటం కోసం గ్రామంలో 36 మందితో సొసైటీగా ఏర్పాటు చేసుకొని ఇట్టి భూమిపై రెవెన్యూ వారు చేసిన అక్రమాలను వెలికి తీసి లిఖితపూర్వకంగా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. సొసైటీ అధ్యక్షుడిగా మద్దిరెడ్డి పుల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా జమ్ముల సత్యం, జనరల్ సెక్రెటరీగా రావి రామకృష్ణారావు, జాయింట్ సెక్రెటరీగా కొరకొప్పుల వెంకటేశ్వరరావు, కోశాధికారిగా కుక్కపల్లి నరసింహారావు, లతోపాటు కూకల కుంట శ్రీనివాసరావు, రావి వీరబాబు, రావి వెంకటేశ్వరరావులతోపాటు 36 మంది కమిటీ ఏర్పాటు చేసుకొని గత నాలుగేళ్ల నుంచి ఇట్టి భూమిపై పోరాటం చేస్తున్నారు.

### గ్రామస్తులు కి అనుకూలంగా ఇచ్చిన నాటి తాసిల్దారు నివేదిక....

టిఎన్ ప్రకాష్ రావు తాసిల్దార్ గా కొనసాగే సమయంలో 2018 ఏప్రిల్ 10 తారీఖున జిల్లా కలెక్టర్,కు ఆర్ సి నెంబర్ 9101 తో, 19 జూలై 2017 నాటి జాయింట్ కలెక్టర్ రిఫరెన్స్ ఆధారంగా సర్వే నెంబర్లు 90, 91, 93, 94, లలో కుంచపర్తి గ్రామానికి చెందిన 12 మంది వ్యక్తులు 90 ఎకరాలను నాటి పట్టేదారైనా గొట్టుపర్తి వెంకటేశ్వరరావు దగ్గర కొనుగోలు చేసినట్లు నాటితాసిల్దార్ విచారించినివేదికలో కలెక్టర్ కి సమర్పించినట్లు సొసైటీ బాధ్యులు తెలిపారు. ఇట్టి భూమి పూర్తిగా గ్రామ రాసిగానే నిర్ణయించినట్లు తాసిల్దార్ ప్రకాష్ రావు నివేదికలో కలెక్టర్కు సమర్పించిన నివేదిక దాఖలాలు సొసైటీ బాధ్యులు ప్రభాతవార్తకు వివరించారు.

### తాసిల్దార్ వివరణ...

వివాదాస్పదంగా ఉన్న కుంచ పర్తి గ్రామ రాశి 90, 91 ,93, 94, సర్వే నెంబర్లలోని 163 ఎకరాల భూమి చుట్టూ కందకంతీయిం చటంజరిగిందని తాసిల్దార్ మాణిక్యరావు ప్రభాతవార్తకు తెలిపారు.

# నేటి నుంచే పొంగులేటి ప్రచార హోరు

**ఏదులాపురం మున్సిపాలిటీలో మంత్రి పర్యటన ఖరారు**

**వార్డుల వారీగా ప్రచార షెడ్యూల్ విడుదల**

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేటి నుంచి ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా పర్యటించనున్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన వార్డుల వారీగా పర్యటిస్తూ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పర్యటనకు సంబంధించిన వివరాలను శుక్రవారం రాత్రి ఓ ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 07:30 గంటలకు 6వ వార్డులో పర్యటన ప్రారంభం కానుంది. అనంతరం 08:00 గంటలకు 5వ వార్డులో,08:30 గంటలకు 4వ వార్డులో ఆయన పర్యటిస్తారు. ఉదయం 09:00 గంటలకు 3వ వార్డు, 25వ వార్డుల్లో మంత్రి ప్రచారం నిర్వహించనున్నారు. కావున ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ఇన్ చార్జ్ లు, జోనల్ ఇన్ చార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని దయాకర్ రెడ్డి కోరారు. మంత్రి పర్యటన నేపథ్యంలో ఆయా వార్డుల్లో స్థానిక నాయకులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# భోజ్యా తండా ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని 18 మంది విద్యార్థులకు అస్వస్థత

**(మొదటి పేజీ తరువాయి..)**

విద్యతోపాటు, ఆరోగ్యవంతమైన భోజనాన్ని కూడా అందించాలని గొప్ప సదుద్దేశంతో ప్రభుత్వం ముందడుగు వేసి సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనానికి శ్రీకారం చుట్టి విద్యాభివృద్ధికి బాటలు వేస్తున్నా కూడా.. అట్టి ప్రభుత్వ సంకల్పాన్ని బాధ్యతగా అమలుపర్చడంలో కొందరు అధికారులు నిరక్ష య వ్యవహార ధోరణితో వ్యవహరించడం వల్లనే.. రాష్ట్రంలో ఎదో ఒక మూలన పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వికటించి, విద్యార్థులు అస్వస్థతకు గురై హాస్పిటల్ పాలవుతున్న ఘటనలు పరిపాటే... అటువంటి నిరక్ష్యాన్లికి ఏమాత్రం తీసిపోని విధంగా కొనిజర్ల మండల పరిధిలో భోజ్యా తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ప్రధానోపాధ్యాయుని నిరక్ష య వ్యవహారం తీరుతో మధ్యాహ్న భోజనం వికటించి, అది తిన్న 18 మంది విద్యార్థులకు అస్వస్థతకు గురైన దిగ్భ్రాంతికర ఘటన ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలో చోటు చేసుకున్నది. స్థానికులు, పాఠశాల హెడ్మాస్టర్, మండల విద్యాశాఖ అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలో భోజ్యా తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తుండగా.. అందులో మొత్తం 38మంది విద్యార్థులు చదువుతున్నారు. కాగా శుక్రవారం రోజున అసిస్టెంట్ ఉపాధ్యాయుడు ట్రైనింగ్ నిమిత్తం వెళ్లగా, విధుల్లో ప్రధానోపాధ్యాయుడు మాత్రమే విధుల్లో ఉన్నారు. కాగా విద్యార్థులకొరకు వండిన మధ్యాహ్న భోజనాన్ని విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు నాణ్యతను పరిశీలించిన తర్వాతే విద్యార్థులకు పెట్టవలసి ఉన్నా.. కానీ విధుల్లో ఉన్న ప్రధానోపాధ్యాయుడు అటువంటిదేమీ చూడకుండా నిరక్ష య్లంగా వ్యవహరించడంతో , ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరూ మధ్యాహ్నం భోజనం తిన్నారు. తిన్న 15 నిమిషాల్లో ఒక్కసారిగా విద్యార్థులకు కడుపులో నొప్పి వాంతులు కావడంతో విద్యార్థులు కుప్పకూలినారు, గమనించిన ఉపాధ్యాయుడు , ఉన్నతాధికారులకు, 108కి సమాచారం అందించి హుటాహుటిన కొంతమంది విద్యార్థులను ఆటోలో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తుండగా, మరికొందరిని అంబులెన్స్, ఇతర వాహనాల్లో తీసుకొని వచ్చి జాయిన్ చేసి చికిత్స అందిస్తున్నారు. వీరులో 18 మంది విద్యార్థులు అస్వస్థత గురై వైద్య చికిత్స కొనసాగుతుండగా. మిగిలిన విద్యార్థులు వైద్యుల పర్యవేక్షణలో ఉంచి అబ్జర్వేషన్ చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే దిగ్భ్రాంతి పరామర్శ... ఘటన తెలుసుకున్న స్థానిక వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, హుటాహుటిన ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి బాధిత విద్యార్థులను పరామర్శించి వారి యోగ క్షేమాలు తెలుసుకొని ధైర్యంగా ఉండాలని సూచించి. విద్యార్థుల ఆరోగ్యంపై వైద్యులతో మాట్లాడి పూర్తిస్థాయిలో మెరుగైన వైద్య చికిత్స అందేలా, ఎటువంటి లోటు రాకుండా చూడాలని కోరి, బాధిత విద్యార్థుల తల్లిదండ్రులందరూ సంయమనం పాటించి ధైర్యంగా ఉండాలని కోరినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇటువంటి దిగ్భ్రాంతికర ఘటన చోటు చేసుకోవడం బాధాకరమని, ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం తరఫున పటిష్ట కార్యాచరణ ఏర్పాటు చేసేలా చూసి, జరిగిన ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాసనొస్తున్నా వడ్డించారు.. విద్యార్థులు, తల్లిదండ్రులు .. విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినే సమయంలో ప్లేట్లో పెట్టిన భోజన పదార్థాలు వేరే వాసన వస్తున్నాయని చెప్పినా పట్టించుకోలేదని, అది తిన్న 15 నిమిషాల్లోనే విద్యార్థులకు కడుపునొప్పి వాంతులు అయినాయని, విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వండిన భోజన పదార్థాలను పరిశీలించగా అవి పాడైన వాసన వచ్చిందని అనుమానం తెలపడం గమనార్హం.. ప్రధానోపాధ్యాయునిపై డీఈఓ కన్నెర్ర... సస్పెండ్.. జరిగిన ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైనీ సంబంధిత ప్రధానోపాధ్యాయుణ్ణి వివరణ కోరగా పాఠశాలలో వండిన మధ్యాహ్న భోజన పదార్థాలను ముందస్తుగా తిని చూడడానికి కొంచం లేటుగా వెళ్లే సరికే విద్యార్థులు తినడం అయిపోయిందనే, పలు పోలుపోని కారణాలను సమాధానం చెప్పడంతో, అతనిపై ఆగ్రహం వ్యక్తం చేసి.. సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. వాస్తవానికి మధ్యాహ్న భోజన పదార్థాలు ఆరోగ్యంగా ఉన్నాయో లేవో ముందస్తు చూడవలసిన ప్రత్యేక భాధ్యత సంబంధిత ప్రధానోపాధ్యాయులదేనని హితవు పలికి.. పాఠశాలను సందర్శించిన డీఈఓ, ఏసిపి,.. భోజనం వికటించి అస్వస్థతకు గురైన బోజ్యా తండా పాఠశాలను డీఈవో ఏసీపీ సీఐలు సందర్శించి ఘటన జరిగిన ప్రదేశాన్ని, మంచినీళ్ల ట్యాంకును పరిశీలించి పలు వివరాలు సేకరించడం జరిగింది.

## వ్యవసాయ కళాశాలలో బోధనేతర సిబ్బందికి క్రీడాపోటీలు

అశ్వారావుపేట రూరల్, జనవరి 30 (ప్రభాతవార్త):





స్థానిక వ్యవసాయ కళాశాలలో శుక్రవారం మూడు రోజుల పాటు జరగనున్న బోధనేతర సిబ్బందికి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ చల్లా



వేణుగోపాలరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ విద్యాలయం అభివ ద్ధిలో బోధన, బోధనేతర సిబ్బంది పాత్ర ఎంతో కీలకమైందని వారికి కావల్సిన మౌలిక వసతులను కల్పించడానికి నిరంతరం క షిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 5జోన్స్ కంటిజెంట్స్ పాల్గొనగా వ్యవసాయ విద్యాలయం బోధన, బోధనేతర సిబ్బందిపాల్గొన్నారు.

## ఆరవ వార్డుకు నామినేషన్ దాఖలు చేసిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కాపా చంద్రకళ

వైరా టౌన్ జనవరి 30 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు కు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రముఖ వైద్యురాలు లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి డాక్టర్ కాప చంద్రకళ నామినేషన్ సమర్పించారు అభిమానులు హాజరైతమమద్దతును తెలియజేశారు. వైద్యురాలిగా లయన్స్ క్లబ్ ద్వారా సేవలందించి అన్ని వర్గాల ప్రజల నుంచి ఆదరణ పొందిన కాపా మురళీకృష్ణ దంపతులకు ప్రత్యేక గుర్తింపు ఉంది. క్లబ్బు ద్వారా అనేక సేవలందిస్తూ మురళీకృష్ణ దంపతులు ప్రజల సమస్యలపై అవగాహన, అందుబాటులో ఉండే సేవ మార్గం, ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా మెలగగలగడం వారికిబలంగా మారాయి.పార్టీతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధికి అవసరమైన పనులను ముందుకు తీసుకెళ్లే సామర్థ్యం వారి కి ఉందన్న నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతోంది.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి దృక్పథాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలకపాత్రపోషించడానికి సిద్ధమయ్యారు. .వార్డు లో మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా పని చేస్తానని వారు స్పష్టం చేస్తూ వస్తున్నారు.అన్ని వర్గాలను కలుపుకుంటూ, సమిష్టి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నవారి నాయకత్వం విజయపథంలో దూసుకుపోతుందనే అభిప్రాయం 6వ వార్డు ప్రజల్లో బలంగా వినిపిస్తోంది.ఈ నామినేషన్ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కంటి హస్పటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు, తోటకూర శ్రీకాంత్, చింతలపూడి

## అక్రమ రవాణాలపై పోలీసుల పోలీసుల ఉక్కుపాదం

### ఒక ఇసుక ట్రాక్టర్ సీజ్ - కేసు నమోదు

ముదిగొండ ప్రభాతవార్త.

ముదిగొండ మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం 06:00 గంటలకు పెట్రోలింగ్‌లో భాగంగా న్యూ లక్ష్మీపురం సమీపంలో గస్తీ నిర్వహిస్తున్న ముదిగొండ పోలీసు సిబ్బంది అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించారు. గాంధీనగర్ గ్రామానికి చెందిన పందిరి విజయరావుకు చెందిన ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు సీజ్ చేశారు.ఈ ఘటనపై ఇన్స్పెక్టర్ మురళి ఆదేశాల మేరకు ఎస్‌ఐ కృష్ణప్రసాద్ కేసు నమోదు చేశారు. అక్రమ ఇసుక రవాణాపై ఎలాంటి సడలింపులు ఉండవని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు

ముదిగొండ ప్రభాతవార్త.

ముదిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన 20 ఏళ్ల యువకుడిని పోక్సో కేసులో శుక్రవారం జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు 26.01.2026 తేదీన నమోదు అయినట్లు వెల్లడించారు.కేసు వివరాల ప్రకారం, మైనర్ బాలిక కాలేజీ నుంచి ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో నిందితుడు ఆమెను వెంటాడుతూ నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి చేయి పట్టుకొని బలవంతం చేయబోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాలిక ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తు అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని న్యాయస్థానం ముందు హాజరుపరిచిన పోలీసులు, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. బాలికలపై జరిగే అకృత్యాల విషయంలో ఎలాంటి సడలింపులు ఉండవని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ముదిగొండ సీఐ మురళి తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### ఏడుగురిని అదుపులో తీసుకున్న ఎస్సై శివరామకృష్ణ

చండ్రుగొండ ప్రభాతవార్త

పేకాట స్థావరంపై దాడిచేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులో తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై శివరామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ… నమ్మదగిన సమాచారం మేరకు బెండలపాడు గ్రామ శివారులో కొంతమంది పేకాటాడుతున్నట్లు



వచ్చిన సమాచారంతో తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడిలో పేకాటా ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు, రూ 10,260 నగదు, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు చేయడం నేరం మాత్రమే కాకుండా వ్యక్తిగత జీవితానికి కుటుంబానికి హానికరం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఇలాంటి వ్యసనాలకు దూరంగా ఉండి సమాజంలో శాంతిభద్రతలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే మీ ప్రాంతాల్లో ఎవరైనా చట్టవిరుద్ధమైన కార్యక్రమాలు చేపడితే వెంటనే 100 కు సమాచారం ఇవ్వాలని. సమాచారం ఇచ్చిన వారికి పేర్లను గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జోరుగా ఇసుక రవాణా

టేకులపల్లి జనవరి 30 ప్రభాతవార్త.

టేకులపల్లి మండలంలోని తోడుకున్నోడికి తోడుకున్నంత చందాన వ్యవహరిస్తున్న ఇసుక సురులు గాడ నిద్రలో నిఘా వ్యవస్థ ట్రాక్టర్ ఇసుక 5000 నుండి 7వేల దాకా ప్రాంతాలను బట్టి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న ఇసుక మాఫియా వివిధ ప్రాంతాల నుంచి ఇష్టానుసారంగా రాత్రి పగలు తేడా లేకుండా పడగలుగుతున్న ఇసుక మాఫియా సంపత్ నగర్ పరిధిలోని పాలవాగు ఇసుక తవ్వి రాత్రి పగలు తోడేస్తున్న ఇసుకాసురులు పట్టించుకున్న పాపాన పోవట్లేదు అధికారులు అక్రమ దందాకు చెక్ పెట్టి పారిదర్శకంగా కుప్పాన్లతో ధరపోటు కాకుండా తగు న్యాయం చేయాలని సామాన్య ప్రజలు ఇందిర ఇళ్ల బాధితులు వాబోతున్నారు ఇసుకను పర్యవేక్షి ంచాల్సి న రెవిన్యూ పోలీస్ అటవీ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు అని మండల ప్రజలు మండిపడుతున్నారు

## నేరాలు-దారుణాలు

## లారీ స్కూటీ డి ఒకరికి గాయాలు గాయాల పాలైన పోస్టల్ ఉద్యోగి

కారేపల్లి జనవరి 30 ప్రభాతవార్త

ఖమ్మం ఇల్లందు రహదారి మార్గంలో కారేపల్లి క్రాస్ రోడ్ బస్టాండ్ సెంటర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పోస్టల్ ఉద్యోగి ప్రవీణ్ తీవ్ర గాయాలు కాగా ఖమ్మం తరలించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా



ఉన్నాయి సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ బస్టాండ్ సెంటర్లో లారీస్కూటీ ఢీకొని పోస్టల్ ఉద్యోగికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కామేపల్లి మండలం జోగుగూడెం తపాలా శాఖ బ్రాంచ్ కార్యాలయంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ (బిపిఎం)గా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ తన స్కూటీపై కారేపల్లి వైపు నుండి జోగుగూడెం వెళ్తున్నాడు. ఈ క్రమంలో కారేపల్లి క్రాస్ రోడ్ బస్టాండ్ సెంటర్లో జోగుగూడెం వైపు మూలమలుపు తిరుగుతుండగా ఖమ్మం నుండి వేగంగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రవీణ్ తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న కారేపల్లి ఎస్‌ఐ బైరు గోపి క్షతగాత్రుడిని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన ప్రవీణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లాకు చెందినవాడిగా తోటి ఉద్యోగులు తెలిపారు.

## ఉసిరికాయలపల్లిలో దొంగల భయంఆందోళన చెందుతున్న గ్రామస్తులు

కారేపల్లి జనవరి 30 ప్రభాతవార్త

స్థానిక సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయతీలో గత కొద్ది రోజులుగా గుర్తు తెలియని దొంగలు గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కిరాణా షాపులు మరియు ఇంట్లో ఎవరు లేని ఇండ్లను



ఎంపిక చేసుకొని అర్ధరాత్రి ఇంటి తలుపులనుకిటికీలను పగలగొట్టి ఇంట్లోని సామాన్లు ఎత్తుకెళ్తున్నారు. అదేవిధంగా కిరాణా షాపులనే టార్గెట్ చేసి షాపు తాళాలు పగలగొట్టి షాపులో ఉన్నటువంటి వస్తువులను ఎత్తుకెళ్తున్నారు. దొంగలు సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు మొక్కులు చెల్లించడానికి వెళతారని ఆసరా చేసుకుని ఇంట్లో మనుషులు లేని ఇళ్లను ఎంపిక చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారు. గ్రామస్తులు ఇంటిని వదిలిపెట్టి సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లడానికి భయపడుతున్నారు. ప్రస్తుతం గ్రామంలో జరుగుతున్న పరిణామాలకు భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామస్తులు పోలీస్ శాఖ తక్షణమే స్పందించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం

జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 30:

మండల పరిధిలోని కరివారిగూడెం గ్రామంలో నూనావత్ హాతీరాం ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా శుక్రవారం అగ్ని ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇంట్లోని గృహోపకరణాలు కాలిపోయాయి. అకస్మాత్తుగా ప్రమాదం జరగటంతో ఇంట్లో ఉన్న వ్యక్తులు ఒక్కసారిగా బయటకు రావటంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం తెలుసుకున్న గ్రామ పంచాయతీ సర్పంచ్ బోడా దుర్గా భీమారావు, విద్యుత్ శాఖ సిబ్బంది హుటాహుటిన ప్రమాద స్థలానికి వెళ్లి పరిశీలించారు.

# మూడు దశాబ్దాల అన్నదాతల నిరీక్షణకు మోక్షం....

- ఆరు కోట్ల నిధులతో లింకు రోడ్డుకు బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిన అధికారులు...
- ఎమ్మెల్యే జారే ఆమోదంతో అన్నదాత ముఖంలో ఆనందము...
- లింకు రోడ్డును అన్నదాతలతో సర్పంచ్. సంబంధిత అధికారులు పరిశీలన....
- మండలాన్ని అభివృద్ధి పదంలో పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే జారేకు అభినందనల వెల్లువ



**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలంలో మూడు దశాబ్దాల అన్నదాతల నిరీక్షణకు మోక్షం కలుగు నుంది అందరికీ ఉపయోగపడేలా లింకు రోడ్డును వీటి రోడ్డుగా చేపట్టునున్న ఆ కాంక్షను అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జాలి తలసి అన్నదాతలు అడిగిన వెంటనే ఈ రోడ్డును నిర్మాణం చేపట్టి అన్నదాతలకు త్వరలోనే అందుబాటులోకి తెస్తా అని కనీసం వారం కూడా గడవక ముందే సంబంధిత అధికారులను వెంటనే చంద్రుగొండలో చేపట్టునున్న లింకు రోడ్డుతో పాటు వేదుళ్ళ వాగు పై బ్రిడ్జిని నిర్మాణనికినిధులు అంచిన వేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించడంతో ఆగమేఘాలపై శుక్రవారం సంబంధిత అధికారులు చంద్రుగొండ చేరుకున్నారు గ్రామ సర్పంచ్ ఇస్లావతి రుక్మిణి . అన్నదాతలతో కలిసి లింకు రోడ్డును పరిశీలించినారు వాగునుసైతం పరిశీలించి వాగుపై బ్రిడ్జి మరియు సుమారు 3.6 కిలోమీటర్ల గాను సుమారు 6 కోట్లకు పైగా ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు వివరాల్లోనికి వెళ్తే చంద్రుగొండ మండలం చంద్రుగొండ నుండి లంకల వాగు దాటి. జూలూరుపాడు వెళ్లే రోడ్డు నుండి వెంకటాపురం వెళ్లే అందుకు ఉన్న లింకు రోడ్డు.ను బీటీ రోడ్డు మరియు బ్రిడ్జి ని నిర్మిస్తే 15 కిలోమీటర్ల దూరాన్ని ఐదు కిలోమీటర్ల కి తగ్గించ వచ్చును అలానే రెండు గ్రామాల లో ఉన్న నాలుగు వందమంది అన్నదాతలకు 2 వేల ఎకరాలకు పైగా సాగు భూమి నీ సేద్యం చేస్తున్న అన్నదాతలకు ఎంతో ఉపయోగపడుతుంది అలానే ఆ రోడ్డు బీటీ రోడ్డు కావడంతో వాహనదారులకు మరియు అన్నదాతలకుతమ పంటలకు మందు కట్టలు తమ సేల్లోకి తరలించేందుకు అనుగుణంగా ఉంటుంది ఎందరోకో ఉపయోగకరమైన రోడ్డును కావాలని గత ప్రభుత్వ హయాంలో ఎందరో నాయకులను వేడుకున్న కనీసం కన్నెత్తి కూడా చూడలేదు అంతకుముందు కాంగ్రెస్ అయామ్ లో ఈ లింకు రోడ్డు మంజూరు అయింది జడ్పిటిసి నిధులు మంజూరు చేసి గ్రావెల్ తో లింక్ రోడ్డు ని చేపట్టడం జరిగింది అప్పటినుండి వాగుపై బ్రిడ్జి అలానే భేటీ రోడ్డు కావాలి అని అన్నదాతలు కళ్ళు కాయలు కాసేలా చూస్తున్నారు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది అశ్వరావు పేట ఎమ్మెల్యే గాజారే ఆదినారాయణ స్వీకరించారు మండలం పై ప్రత్యేక దృష్టి సారించి మిగిలిన మండలాల కన్నా చంద్రుగొండ మండలాన్ని అభివృద్ధి పదములో పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే జారేకి గత వారం రోజుల క్రితం ఎమ్మెల్యే మండల పర్యటనలో జారెను అన్నదాతలు కలిసి తమ రోడ్డుని బీటీ రోడ్డుగా మార్చాలని వేడుకున్నారు అన్నదాత ఆవేదన విన్న ఎమ్మెల్యే చలించి కచ్చితంగా ఈ రోడ్డును మంజూరు చేస్తా అంటూ హామీ ఇవ్వడంఅదే తరహాలో ఎమ్మెల్యే అన్నట్లుగానే శనివారం సంబంధిత అధికారులను రోడ్డు మరియు బ్రిడ్జి ను నిర్మించేందుకు ప్రతిపాదనలను పంపించడం చూస్తే ఎన్నో ఏండ్లగా ఎదురు చూస్తున్న అన్నదాతల కల నెరవేరు పోతుంది త్వరలోనే బీటీ రోడ్డు మరియు వాగుపై బ్రిడ్జి శాంక్షన్ అయి పనులను చేపట్టాలని ఆశిద్దాం ఈ కార్యక్రమంలోనే వార్డు సభ్యులు బుంగ శ్రీను. నారాయణరావు. నరేష్. అంతటి కిసాన్ బి పరమేష్ రావ్ వడ్లమూడి నరసింహారావు పిల్లి లక్ష్మణరావు బి నరసింహారావు పారుపల్లి భాస్కరరావు కడియాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### - ఈ రోడ్డుతో అన్నదాతలకు ఎంతో మేలు జరుగుతుంది

#### - రైతు కావూరి రమేష్



వెంకటాపురం ఈ రోడ్డు పూర్తి అయితే వెంకటాపురం రైతులకు ఇటు చంద్రుగొండ రైతులకు ఎంతో మేలు జరుగుతుంది రెండు గ్రామాల మధ్య వాగు ఉండడంతో వర్షాకాలం లో వాగు ప్రవాహానికి వాగు దాటే అందుకు అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అలా కాదని అత్యవసర పరిస్థితుల్లో వాగును దాటే క్రమంలో ముగ్గురు మృత్యువాత పడ్డారు అలాంటి వాగుపై వాహనాల ద్వారా మందు కట్టలు తరలించేందుకు ప్రాణాలకు సైతం తెగించి వ్యవసాయం చేయవలసి వస్తుంది అలాంటి వాగుపై బ్రిడ్జి మరియు బీటీ రోడ్డు చేపట్టునున్న అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అందుకు సహకరించిన అధికారులు అధికార పార్టీ నాయకులకు రుణపడి ఉంటామన్నారు.

### - కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం.....

#### - సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి



కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాతి రైతుల అభివృద్ధి లక్ష ్యంగా ప్రభుత్వ పరిపాలన ఉంటుంది అట్లాంటిది మన నియోజకవర్గ ఎమ్మెల్యే జారే అన్న కావడం మన అందరి అదృష్టం అన్నకు అన్నదాతల కష్టాలు సుఖాలు తెలుసు అలాంటిది అన్నదాతల ఎన్నోవేళ్లుగా ఎదురుచూస్తు ఎదురుకుంటున్న సమస్యను పరిష్కరించే దిశగా చేపడుతున్న బీటీ రోడ్డు బ్రిడ్జి నిర్మాణాన్ని అన్న ఆమోదించడం నిజంగా జారే అన్నది జాలి గుణమే అనటానికి ఇదే నిదర్శనం అన్నారు.

### - ఎమ్మెల్యే జారే అన్నకు జీవితాంతం రుణపడి ఉంటాం...

#### - యువరైతు రాయల రమేష్



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తూ రైతే రాజు అనే దానికి ఏ మాత్రం తీసుపోకుండా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నదాతల వేండ్ల నాటి కలను తీరుస్తున్నందుకు అన్నకు జీవితాంతం రుణపడి ఉంటాం అన్నారు అన్నను అడిగిన వెంటనే బీటీ రోడ్డు తో పాటు బ్రిడ్జి నిర్మాణానికి సంబంధిత అధికారుల చేత ఎస్టిమేషన్ వేయించడం తో అన్నదాత ముఖంలో ఆనందం కనిపిస్తుంది అన్నారు ఈ రోడ్డు వల్ల మండల ప్రజల అందరికీ ఎంతో మేలు జరుగుతుంది అన్నారు అలానే వాహనదారులకు సైతం రవాణా కు అనుకూలంగా ఉంటుంది అంటూ తెలిపారు అలానే ఈ రోడ్డు నిర్మాణానికి అధికార పార్టీ నాయకులు సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### - కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పని చేసినందుకు గర్వంగా ఉంది

#### - బడుగు శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



ఈ లింకు రోడ్డు ను బిటి రోడ్డు గా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జారెని కోరగా స్పందించి వెంటనే ఆమోదించిన ఎమ్మెల్యే జారే అన్నకు జీవితాంతం రుణపడి ఉంటాంఎన్నో ఏళ్లగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉన్న నాకు ఇప్పుడు ఎంతో గర్వంగా ఉంది అన్నారు కాంగ్రెస్ పార్టీతోనే రైతులకు న్యాయం జరుగుతుంది అనడానికి ఇదే నిదర్శనం అన్నారు గత ప్రభుత్వ హయాంలో చేయలేని అసాధ్యమైన పనిని సాధ్యం చేస్తున్న ఎమ్మెల్యే జారే అన్నకు మా అన్నదాతల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రశాంతంగా... ముగిసిన నామినేషన్ల పర్వం

**- చివరి రోజు 578 నామినేషన్లు**

**- కార్పొరేషన్‌లో మొత్తం 754 నామినేషన్‌లు దాఖలు..**

కొత్తగూడెం, జనవరి 30 ప్రభాతవార్త :




కార్పొరేషన్ ఎన్నికల భాగంగా తొలి అంకం నామినేషన్ల స్వీకరణ పర్వం ప్రశాంతంగా ముగిసింది. ఈనెల 28, 29, 30 తేదీల్లో మూడు రోజులపాటు అధికారులు నామినేషన్లు స్వీకరించారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 60 డివిజన్లో ఉన్నాయి. కొత్తగూడెం పరిధిలో 29, పాల్వంచ పరిధిలో 27, సుజాతనగర్ పరిధిలో నాలుగు డివిజన్లను కలుపుకొని మొత్తం 60 డివిజన్లకు గాను ఆయా పార్టీల నుంచి అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. తొలి రోజు, రెండవ రోజు కేవలం 176 నామినేషన్లు దాఖలు కాగా, చివరి రోజు శుక్రవారం ఏకంగా 578 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు క్యూ లైన్ లో ఉన్న అభ్యర్థుల నుండి అధికారులు నామినేషన్లు స్వీకరించారు. అయితే రాత్రి 10 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం జరిగినట్లు తెలుస్తోంది మొత్తం 60 డివిజన్లో గాను 754 నామినేషన్లు దాఖలు అయ్యాయని అధికారులు వెల్లడించారు. నామినేషన్ల పరిశీలన స్క్రూట్ ని, విత్ డ్రా ల తర్వాత బరిలో ఉండే అభ్యర్థుల సంఖ్య ఖరారు కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రధాన పార్టీలన్నీ అన్ని డివిజన్లకు నామినేషన్లు దాఖలు చేయగా, స్వతంత్ర అభ్యర్థులు, ఆయా పార్టీల నుండి టికెట్ ఆశించి భంగపడిన వారు రెబెల్స్ గా మారి తమ నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలుస్తోంది. శుక్రవారం నమోదైన కొత్తగూడెం డివిజన్ 290, పాల్వంచ డివిజన్ 240 సూజాతనగర్ డివిజన్ 48, మొత్తం 578 నామినేషన్లు నమోదయ్యాయి. సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా కూడా నామినేషన్ వేయడం జరిగింది.



# ముగిసిన బార్ కౌన్సిల్ ఎన్నికలు

ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:

శుక్రవారం నాడు జరిగిన బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఖమ్మం బార్ అసోసియేషన్ లో జరిగిన ఎన్నికలలో మొత్తం 990 ఓట్ల కు గాను 887 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ ఓటింగ్ లో అధిక సంఖ్యలో న్యాయవాదులు ఉల్లాసంగా పాల్గొన్నారు.




# సీఎం కప్ క్రీడల్లో భరత్ స్కూల్ సత్తా.. మధిరకు క్రీడా గర్వకారణం!

**- క్రీడలతో క్రమశిక్షణ, విజేతలతో భవిష్యత్‌కు బాటలు వేసిన భరత్ విద్యాసంస్థలు!**

మధిర నియోజకవర్గ ప్రతినిధి ప్రభాతవార్త : సీఎం కప్ క్రీడల్లో మధిర నియోజకవర్గం మరియు మధిర మున్సిపాలిటీకి భరత్ స్కూల్ విద్యార్థులు ఎంపికై మరోసారి తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు. నిన్న స్థానిక టీవీఎం స్కూల్‌లో నిర్వహించిన క్రీడా పోటీల్లో భరత్ స్కూల్ విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి ఎంపిక కావడం విశేషం.మధిర మున్సిపాలిటీ స్థాయిలో కబడ్డీ ఖోఖో క్రీడలకుటి. రమ్య, బి. నాగ చంద్రిక, యు. సింధు, యు. కీర్తన, వి. లాస్య రెడ్డి,ఎం. బాలు, వై. శ్రీనివాస్ రెడ్డి, ఎస్.కె. అర్బజ్ ఎంపికై భరత్ స్కూల్ కీర్తిని ఇనుమడింపజేశారు.అలాగే మధిర నియోజకవర్గ స్థాయిలోక్యారమ్స్ లో ఎం. ఉదయ లోహిత్, ఎస్. సుమంత్ రెడ్డి, ఎస్.కె. అలీ హుస్సేన్, చెస్ లో జె. మోక్షి త్ కృష్ణ, టి. అజయ్ కృష్ణ, ఎస్.కె. అనీఫ్, సిహెచ్. విశ్వతేజ, యోగాలో ఎన్. అభిలాష్, విగ్నేష్ సాయి, సిహెచ్. విశ్వతేజ ఎంపికయ్యారు.చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్న భరత్ విద్యాసంస్థల విధానానికి ఇది నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు భావన వంటి విలువలు క్రీడల ద్వారా విద్యార్థుల్లో నాటుకుపోతున్నాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి విద్యాలత వెంకటరెడ్డి , ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు , తాండ్ర ఉమాదేవి, ఇన్‌చార్జీలు కటికల రవీంద్రారెడ్డి, స్రవంతితో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ఘనంగా అభినందించారు.భవిష్యత్‌లో జిల్లా, రాష్ట్ర స్థాయిలోనూ భరత్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటుతారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.






# న్యాయవాది ప్రతిభ.. నిందితుడికి విముక్తి

- ప్రాసిక్యూషన్ పునాదులను కదిలించిన లాయర్ వినయ్ కుమార్
- 310 కిలోల గంజాయి కేసులో నిందితుడికి విముక్తి
- పోలీసుల అభియోగాలను కొట్టివేసిన కొత్తగూడెం కోర్టు
- ఎన్‌డీపీఎస్ నిబంధనల ఉల్లంఘనే ప్రాతిపదిక
- న్యాయవాది బోడ వినయ్ కుమార్ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం

**కొత్తగూడెం, జనవరి 30 ప్రభాతవార్త:**



గంజాయి కేసులో పట్టుబడితే కటకటాల పాలు కావాల్సిందే అనే ఈ రోజుల్లో అటువంటి కేసును సైతం ఛేదించి ప్రాసిక్యూషన్ పునాదులను కదిలించి నిందితుడిగా ముద్ర వేసిన వ్యక్తికి విముక్తి కదిలించిన అరుదైన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటు చేసుకుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం, ఉసిరికాయ పల్లి గ్రామానికి చెందిన బోడ వినయ్ కుమార్ వాదనలతో గంజాయి కేసులో నిందితుడి పక్షాన వాదించి తన ప్రతిభతో చట్టాలపై తనకున్న లోతైన అధ్యయనతో గంజాయి కేసును అలవోకగా ఛేదించడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా... భారీ మొత్తంలో గంజాయి దొరికినప్పటికీ, చట్టపరమైన విధివిధానాల అమలులో పోలీసులు వైఫల్యం చెందితే కేసు నీరుగారిపోతుందని కొత్తగూడెం కోర్టు తీర్పుతో మరోసారి రుజువైంది. అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎస్సి(ఎన్డిపిఎస్) నంబర్ . 190/2022 కేసులో 310 కిలోల గంజాయితో పట్టుబడినట్లు భావించిన నిందితుడిని అదనపు జిల్లా న్యాయమూర్తి నిర్దోషిగా ప్రకటిస్తూ సంచలన తీర్పునిచ్చారు.

**- న్యాయవాది బోడ "వినయ్ కుమార్" వాదనలతో**

ఈ కేసులో నిందితుడి తరఫున వాదించిన న్యాయవాది బోడ వినయ్ కుమార్ తన పదునైన వాదనలతో ప్రాసిక్యూషన్ పునాదులను కదిలించారు. ఆయన ప్రధానంగా మూడు అంశాలను కోర్టు ముందు ఉంచారు.

**- చట్టం ఏం చెప్తోంది?:**

ఎన్‌డీపీఎస్ చట్టం సెక్షన్ల ప్రకారం సోదాలు, స్వాధీనం సమయంలో పాటించాల్సిన "కార్డినల్ రూల్స్"ను పోలీసులు గాలికొదిలేశారు.

**- రికార్డుల్లో లోపాలు:**

కేసు డైరీకి, క్షేత్రస్థాయిలో జరిగిన దర్యాప్తుకు పొంతన లేదని సాక్ష్యాధారాలతో నిరూపించారు.

**- విధివిధానాల ఉల్లంఘన:**

నిందితుడి హక్కులకు భంగం కలిగించడమే కాకుండా, సెర్చ్ ఆపరేషన్‌లో నిబంధనలను పాటించలేదని ధ్వజమెత్తారు.

అభియోగ పక్షం(ప్రాసిక్యూషన్) సమర్పించిన సాక్ష్యాలు నేరాన్ని నిరూపించడానికి ఏమాత్రం సరిపోవని న్యాయస్థానం అభిప్రాయపడింది. దర్యాప్తులో ఉన్న లోపాలు మరియు చట్టపరమైన నిబంధనల ఉల్లంఘనను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి, నిందితుడికి ఈ కేసు నుండి పూర్తి విముక్తి (ఆసిక్విట్టాల్) కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. "ఇది చట్టం సాధించిన విజయం" "కేసు తీవ్రత ఎంత ఉన్నా, దర్యాప్తు సంస్థలు రాజ్యాంగం, ఎన్‌డీపీఎస్ చట్టం కల్పించిన విధివిధానాలను తప్పనిసరిగా పాటించాలి. నిబంధనల అతిక్రమణ జరిగితే ప్రాసిక్యూషన్ ఎంతటి భారీ కేసునైనా ఓడిపోక తప్పదని ఈ తీర్పు హెచ్చరిస్తోంది."

# ఉరి వేసుకొని బ్యాంకు అధికారి ఆత్మహత్య

**- ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ ఉద్యోగులు**

**- టీజిబీఓఏ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ**

**చుంచుపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:**

ఉరి వేసుకుని ఓ బ్యాంకు ఉద్యోగి బలన్మరణం పొందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తెలంగాణ గ్రామీణ వికాస రీజనల్ బ్యాంక్ లో అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న వేణుగోపాలరావు (37) విద్యానగర్ కాలనీలో కిరాయి ఇంట్లో బుధవారం బలన్మరణం చేసుకోగా అతని మామయ్య సనత్ కుమార్ ఫిర్యాదు మేరకు చుంచుపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే... వేణుగోపాలరావు గతంలో ఖమ్మంలో పనిచేసిన సమయంలో ఇతను మంజూరు చేసిన రుణాల బకాయిలు కొందరు చెల్లించడం లేదని ఇటీవలే ఉన్నత అధికారులు ఇతనితో పాటు మరికొందరు అధికారులకు మెమోలు జారీ చేశారు. దీనితో తీవ్ర మనోవేదనకు గురైన అతను బుధవారం మధ్యాహ్నం ఆఫీస్ నుండి బయటకు వచ్చి విద్యానగర్లో నివాసం ఉంటున్న ఇంట్లో కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో గదిలో ఉరివేసుకొని బలన్మరణానికి పాల్పడ్డాడు. అతని చావు కొందరు బ్యాంకు అధికారులు కారణమంటూ రాసిన లేక లభ్యమైందని కుటుంబ సభ్యులు కన్నీటి పర్వంలో మునిగిపోయారు. కుటుంబ సభ్యులు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం జరిగిన అనంతరం




కర్మకాండల రిత్యా స్వ గ్రామానికి తొర్రూరు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సంఘటన జరిగిన అనంతరం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో విద్యానగర్ రీజనల్ బ్యాంకు పరిధిలో శుక్రవారం క్యాండిల్ లతో జిల్లా ఉద్యోగులందరూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రెసిడెంట్ క్రాంతి కుమార్ మొక్కడ్ మాట్లాడుతూ... తోటి ఉద్యోగి బలన్మరానికి గురవడం చాలా బాధాకరమని అతని చావుకి కొందరు బ్యాంకు అధికారులు కారణమంటూ రాసిన లేకను పోలీసులు ప్రత్యేక దర్యాప్తు జరిపించి మరణానికి కారణమైనటువంటి అధికారులను చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేణుగోపాల్ రావు ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు మా యూనియన్ అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వానదేవతలను సందర్శించిన ఏరియా జీఎం

**రుద్రంపూర్, జనవరి 30 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా లోని గౌతంపుర్ ఎర్రగడ్డ లో ఉన్న సమ్మక్క, సారక్క వన దేవతలను కొత్తగూడెం ఏరియా జీఎం షాలేంరాజు శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనతో పాటు ఏజీఎం రామకృష్ణ, పిఓ నర్సింహారావు, ఎస్ఓ అభిలాష్ లతో కలిసి పూజలు చేసారు. కమిటీ సభ్యులు బిక్షపతి. వేంకటరమణ. గోపు కుమారస్వామి. బాలాజీ. పెగడపల్లి. బిక్షపతి. బడే రమేష్. రవీందర్. సూర్యనారాయణ. కాసార్ల సమ్మయ్య పాల్గొన్నారు.



# అనంతారం, కొమ్ముగూడెంలలో కుష్టు వ్యాధిపై అవగాహప

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 30:**



ప్రపంచ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అనంతారం, కొమ్ముగూడెం గ్రామ పంచాయతీల్లో శుక్రవారం వ్యాధిపై ఆశ, ఆరోగ్య కార్యకర్తలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతారం గ్రామ పంచాయతీలో జరిగిన కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో ఏఎన్ఎం సావిత్రి మాట్లాడుతూ గ్రామంలో ఎవరికైనా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని సూచించారు. తమకు తెలియజేస్తే తగు వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొర్సా రమేష్, పంచాయతీ సెక్రటరీ శైలజ, అంగన్వాడీ సుజాత, ఆశా కార్యకర్త ఝాన్సీ గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం కుష్టు వ్యాధి నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేశారు. కొమ్ముగూడెం గ్రామ పంచాయతీలో కూడా జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలనా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాఫ్ నర్స్ ఝాన్సీ మాట్లాడుతూ కుష్ఠ వ్యాధి "మైక్రో బ్యాక్టీరియమ్ లెప్రా" అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని, లక్షణాలను గుర్తించి చికిత్స పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్యా జ్యోతి, ఉప సర్పంచ్ నవీన్, కార్యదర్శి శ్రీహరి, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని కుష్ఠ వ్యాధి రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు.



# తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలు విజయవంతంగా ముగింపు

**కొత్తగూడెం లీగల్, జనవరి 30 ప్రభాతవార్త:**

తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. ఈ ఎన్నికలు పోలింగ్ ఆఫీసర్ లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు శాంతియుతంగా, క్రమశిక్షణతో నిర్వహించబడ్డాయి. మొత్తం 326 మంది ఓటర్లు ఉండగా, అందులో సుమారు 288 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, అత్యంత పద్ధతిగా మరియు శాంతియుత వాతావరణంలో ఓటింగ్ ప్రక్రియ సాగింది. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సక్రమంగా సీల్ చేసి, భద్రతా ఏర్పాట్ల మధ్య బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ కు పంపించడం జరిగింది. ఈ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల అధికారికి సీనియర్ న్యాయవాది ఎర్రపాటి కృష్ణ, న్యాయవాదులు ధారావత్ రాధాకృష్ణ మరియు హర్షిత సహకరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో ఈ ఎన్నికలు విజయవంతంగా ముగిసినట్లు పోలింగ్ ఆఫీసర్ తెలిపారు.

# కెవికె ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 30:**




మండల పరిధిలోని కరివారిగూడెం గ్రామ పంచాయతీలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంబంధిత కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం సంయుక్తంగా"పంటలపై కోతుల యాజమాన్యానికి అవగాహన" అంశం పట్ల రైతాంగానికి వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రజనీకాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం కనుగొన్న అగ్రి సోలార్ మరియు అగ్రి కానన్ వంటి పరికరాలను వాటి పనితీరును, వాడుకునే జాగ్రత్తలను రైతులకు వివరించారు. గ్రామంలో ఒక నమూనా పరికరం ఏర్పాటుకు అవసరమైన ఉపకరణాలను గ్రామ సర్పంచ్ బోడా దుర్గ భీమారావు, ఉప సర్పంచ్ నరసింహారావు, గ్రామ పెద్దల సమక్షంలో రైతులకు అందించారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ భరత్ మాట్లాడుతూ కెవికె అందించే వివిధ వ్యవసాయరంగ అభివృద్ధి కార్యక్రమాలను, రైతులకు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ హేమ శరత్ చంద్ర, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, బిఎస్సీ అగ్రికల్చర్ నాల్గవ సంవత్సర విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ భుక్య రామచంద్ర నాయక్ నామినేషన్

**పాల్వంచ టౌన్, జనవరి 30 ప్రభాతవార్త:** పాల్వంచ పట్టణంలోని 32వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున డాక్టర్ భుక్య రామచంద్ర నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల అధికారికి అవసరమైన పత్రాలను సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు తెలిపారు. డివిజన్ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాను ఎన్నికల బరిలో నిలుస్తున్నానని డాక్టర్ భుక్య రామచంద్ర నాయక్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పాల్వంచ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# మధిర మున్సిపాలిటీలో 178 నామినేషన్లు దాఖలు

**- బీ ఫారాలు ఇవ్వని అభ్యర్థులు**

**- పోటాపోటీగా ఆశావాహుల నామినేషన్లు**

**- హస్తం కూటమిలో తేలని సీట్ల అవగాహన**

మధిర జనవరి 30 ప్రభాతవార్త:

మధిర మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ముగిసింది. రాజకీయ పార్టీలు వారి వారి అభ్యర్థులను పూర్తిస్థాయిలో ఖరారు చేయకపోవడంతో ఆశావాహులు పెద్ద ఎత్తున నామినేషన్లను దాఖలు చేశారు. మొత్తం 22 వార్డులకు గాను 178 నామినేషన్లు దాఖలైనట్లు కమిషనర్ సంపత్ కుమార్ వెల్లడించారు. అధికార కాంగ్రెస్ పార్టీ టిడిపి సిపిఐ తో కూటమిగా బరిలోకి దిగుతుండగా, సిపిఎం తో కలిసి బి ఆర్ఎస్ పార్టీలు సంయుక్తంగా కలిసి పోటీ చేస్తున్నాయి.. కాగా సిపిఎం టిఆర్ఎస్ పార్టీల మధ్య సీట్ల అవగాహన కొలిక్కి రాగా, తెలుగుదేశం సిపిఐ పార్టీలతో నిర్వహించిన సీట్ల కేటాయింపు సమన్వయ సమావేశం అర్ధాంతరంగా కొనసాగడంతో కూటమిలోని పార్టీల బలాబాలాలను బట్టి నామినేషన్లను వేయడం కనిపించింది. కాంగ్రెస్ పార్టీలో కూడా ఇదే ధోరణి కనపడడంతో పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేయడం కనిపించింది. టిఆర్ఎస్ పార్టీ కూటమిలో కూడా ఆశావాహులు పెద్ద ఎత్తున నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. కాగా రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులకు బి ఫారాలు ఇవ్వకపోవడం గమనించవలసిన అంశం. ఇనామినేషన్ల పరువు ముగియడంతో బరిలో నిలిచిన అభ్యర్థులు కు సంబంధించి నామినేషన్ల స్క్రూటినీ చేపట్టనున్నారు. తుది జాబితా విడుదల కు ముందు నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ కొనసాగనుంది. ఈ లోగా పార్టీలు తమ అభ్యర్థులకు సంబంధించి బి ఫారాలు అందజేయడంతో పాటు ప్రచారాలు చేసుకునేందుకు వీలుగా ముందడుగు వేసే అవకాశం ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీలో చైర్మన్ పదవి కోసం రెడ్డి కమ్మ ఆర్యవైశ్య సామాజిక వర్గాలకు చెందిన ముఖ్య నాయకుల సతీమణులు రంగంలోకి దిగడంతో చైర్మన్ పదవి కై పోటీ పెద్ద ఎత్తున నెలకొన్నదని చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీ పరోక్షంగా వేమిరెడ్డి లక్షి       ్మ తులసికి అవకాశం కల్పించినట్లుగా అధికారికంగానే ప్రకటన లు ప్రచారం అవుతున్నగా మిగిలిన సామాజిక వర్గాలు కూడా ఎవరికి వారే గెలుపు తర్వాత తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటామని పోటీలో దిగేందుకు మాత్రమే కాకుండా గెలుపు కోసం తీవ్రంగా శ్రమించేందుకు పావులు కదుపుతూ ఉండడం మధిర మున్సిపాలిటీలో రసవత్తర పోటీ కొనసాగనున్నదని స్పష్టమవుతుంది. ఇదిలా ఉండగా ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ కూటమి కి సంబంధించి చైర్ పర్సన్ అభ్యర్థినిగా ప్రచారం



అయిన బిక్కి అనిత అనివార్య కారణాలతో పోటీ నుండి విరమించుకున్నట్లు ప్రకటించడంతో ఆ కూటమి లో కొంత సంక్షోభం స్తబ్దత నెలకొంది. ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకత్వం అధ్యక్షుడు తాతా మధు మాజీ మంత్రి అజయ్ కుమార్ మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు చేసిన ప్రయత్నాలు కొంత మేరకు పార్టీ శ్రేణుల్లో జలసత్వాలు నింపేందుకు దోహద పడినట్లు చెప్పవచ్చు. ప్రధానంగా టిఆర్ఎస్ పార్టీ అధికార కాంగ్రెస్ పార్టీ కూటమి లో నెలకొన్న అసంతృప్తులను తమ వైపు ఓటు బ్యాంకు రూపంలో మలుచుకునేందుకు తద్వారా మున్సిపాలిటీలో సీట్లను గెలవడం ద్వారా సత్తాను నిరూపించుకోవాలన్న చదరంగాన్ని నాయకత్వం ఆడుతున్నట్లు తెలిసింది. అయితే కాంగ్రెస్ పార్టీ కూటమి కూడా టిఆర్ఎస్ పార్టీ లో నెలకొన్న సందిగ్ధతను ఇప్పటికే తమవైపు తిప్పుకున్నట్లు వ్యూహాత్మకమైన ఎత్తుగడలను అమలు చేస్తుండడం తో మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా మారుతున్నాయని చెప్పవచ్చు.

**- మధిరలో 178 నామినేషన్లు దాఖలు**

మున్సిపాలిటీలో ఉన్న 22 వార్డులకు గాను 178 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మొత్తం 165 మంది అభ్యర్థులు 178 నామినేషన్లు దాఖలు చేయగా, చివరి రోజు ఒక్కరోజే148 దాఖలయ్యాయి. వీటిలో అధికార కాంగ్రెస్ పార్టీ 86, బిజెపి 21 సిపిఎం 9 టిఆర్ఎస్ 40 టిడిపి 9 ఇతర రిజిస్టర్ పార్టీలు 8 ఇండిపెండెంట్లు ఐదుగురు ఉన్నట్లు కమిషనర్ సంపత్ కుమార్ తెలిపారు.

**- 3నబి ఫామ్‌లు దాఖలకు గడువు**

31న నామినేషన్ల స్క్రూటీని జరుగుతుందని, తిరస్కరించబడిన నామినేషన్లకు సంబంధించి ఆ పిల్లను మరుసటి రోజు స్వీకరిస్తారని కమిషనర్ తెలిపారు. అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత నామినేషన్ ఉపసంహరణకు మూడో తేదీ గడువు ఉన్నదని ఆ రోజు మధ్యాహ్నం 3:00 లోగా బీఫార్ఫ్మ్ అందిస్తే పార్టీ గుర్తులు కేటాయించడం జరుగుతుందని లేనిపక్షంలో స్వతంత్ర అభ్యర్థులుగా పరిగణించి తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని కమిషనర్ వెల్లడించారు.




# ముదిగొండలో కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**- కుష్టు వ్యాధి పూర్తిగా నయం అవుతుంది**

**- వివక్షను అంతం చేద్దాం**

ముదిగొండ ప్రభాతవార్త:



ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 30 జనవరి 2026. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం 30 జనవరి 2026 నుంచి 13 ఫిబ్రవరి 2026 వరకు కొనసాగుతుందని వైద్యులు తెలిపారు. "వివక్షను అంతం చేద్దాం - గౌరవంగా నిలబడదాం" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా సీనియర్ వైద్యాధికారి డాక్టర్ జాలాది నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, కుష్టు వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని స్పష్టం చేశారు. ఇది శాపం కాదని, శిక్ష కూడా కాదని, సరైన సమయంలో చికిత్స తీసుకుంటే పూర్తిగా మానిపోతుందని అన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల భయం అవసరం లేదని, వారిని దూరంగా పెట్టడం తప్పని, ప్రేమ, గౌరవం, మానవత్వంతో చూడాలని పిలుపునిచ్చారు.కుష్టు వ్యాధి లక్షణాలుగా చర్మంపై తెల్లటి లేదా ఎర్రటి మచ్చలు, ఆ మచ్చలపై స్పర్శ తెలియకపోవడం, చేతులు, కాళ్లు, ముఖంలో నిస్సత్తువ కనిపించడం, గాయాలు నెమ్మదిగా మానడం వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో కుష్టు వ్యాధి పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహించబడతాయని, అవసరమైన మందులు కూడా ఉచితంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు. కుష్టు వ్యాధిని దాచకుండా, భయపడకుండా చికిత్స తీసుకుని ఆరోగ్యంగా జీవించాలని ప్రజలకు వైద్యులు విజ్ఞప్తి చేశారు.

# సమన్వయంతో సాగిన ఆదర్శ పాలన - ఎంపీడీవో శ్రీధర్ స్వామికి ఘన పదవి విరమణ





ముదిగొండ ప్రభాతవార్త:

ముదిగొండ మండలం ఆర్.కె పంక్షన్ హాలులో ఎంపీడీవో శ్రీధర్ స్వామి పదవి విరమణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఆయన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.రెండు సంవత్సరాల పదవీకాలంలో ఎంపీడీవో శ్రీధర్ స్వామి అధికారులు-ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం సాధిస్తూ సమర్థవంతమైన పాలన అందించారని వక్తలు ప్రశంసించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు సకాలంలో అందేలా కృషి చేయడంతో పాటు, గ్రామస్థాయి సమస్యలను వెంటనే పరిష్కరించడంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపారని తెలిపారు.ప్రజలతో మమేకమై పనిచేసిన అధికారిగా ఆయన మంచి పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా శ్రీధర్ స్వామిని శాలువాతో ఘనంగా సత్కరించి, ఆయన సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సునీత ఎలిజిబెత్, సూపరింటెండెంట్ భాస్కర్, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మండల అధికారులు, మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సెక్రటరీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# లింకు రహదారులకు రూ.16.35 కోట్లు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం మల్లు

**బోనకల్, ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాల్లో లింకు రహదారులకు బీటీ వేసేందుకు గానూ డిప్యూటీ సీఎం మల్లు భట్టీ విక్రమార్క రూ. 16.35 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు పీసీసీ సభ్యుడు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల ధ్యక్షుడు గాలి దుర్గారావులు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముష్టికుంట్ల నుంచి సీతంపేట గ్రామానికి రూ. 4.75 కోట్లు, రామాపురం నుంచి పాతర్లపాడుకు రూ.2.60 కోట్లు, చొప్పకట్లపాలెం నుంచి దబ్బాకుపల్లి వరకు రూ.2.50 కోట్లు, చిరునోముల నుంచి వత్సవాయి వరకు రూ. 3.20 కోట్లు, బోనకల్ ఆర్అండ్బీ రహదారి నుంచి చిరునోముల వరకు రూ.3,30 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.



నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టీ విక్రమార్క పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఎర్రంశెట్టి సుబ్బారావు, నర్సయ్యశాస్త్రి భూక్యా సైదా నాయక్, తమ్మారపు బ్రహ్మయ్య, యార్లగడ్డ శ్రీను, పాసంగులపాటి కోటేశ్వరరావు. స్వామి. జనప్రియ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ఆర్థిక వితరణ, స్కూల్ బ్యాగుల పంపిణీ

బోనకల్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని గోవిందాపురం (ఏ) ప్రైమరీ పాఠశాలకు భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్ఆర్ఐ భాగం రాకేష్ ఆర్థికంగా సాయం అందించారు. పాఠశాల సూచిక బోర్డు, రంగుల నిమిత్తం శుక్రవారం రూ, 10 వేలు వితరణగా ఇచ్చారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎస్ ఐ పొదిల వెంకన్న చేతుల మీదుగా చిన్నారులకు స్కూల్ బ్యాగులు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. సేవా కార్యక్రమాలు విరివిగా చేయడంతో పాటు, చదువులలో రాణిస్తున్న విద్యార్థులకు తమ వంతు ప్రోత్సాహమందిస్తున్న భాగం రాకేష్ ను అభినందించారు. చిన్న వయసులోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న భాగం రాకేష్ పలువురికి ఆదర్శమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాల నిర్వహణకు మరి కొంతమంది యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇసరం కరుణ, భాగం రాధాకృష్ణమూర్తి, భాగం పాపారావు, భాగం నాగేశ్వరరావు, భాగం శ్రీను, కావూరి వెంకటరావు, గుండప నేని రాజేంద్ర ప్రసాద్, వడ్డెబోయిన సతీష్, దారా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి...

### - నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, జనవరి 30 ప్రభాతవార్త:





మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల వద్ద విధులలో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని, అభ్యర్థులు మరియు వారి అనుచరులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించేలా చూడాలని ఎస్పీ ఆదేశించారు. గుంపులు గుంపులుగా రావడం, నినాదాలు చేయడం, ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపడతామని తెలియజేశారు. సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ, మెటల్ డిటెక్టర్లు, బారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ వంటి భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో శాంతియుత, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు.

## దయాళ్ సేవలు మరువలేనివి...

### - అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 30 ప్రభాతవార్త:



విద్యాశాఖలో స్కూల్ అసిస్టెంట్ గా ప్రస్థానం ప్రారంభించి ప్రధానోపాధ్యాయులుగా మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూనే దేశంలోనే మొట్టమొదటి గిరిజన బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ గా కూడా వ్యవహరించి తానే అభివృద్ధికి అహర్నిశలో కృషి చేసి కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారిగా గత ఆగస్టులో రిటైర్ అయిన శ్రీరామ్ విద్య ప్రాంగానికి చేసిన సేవలు మరువలేనివని భావితరాల వారు ఆ సేవలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా ప్రభుదయాలను ప్రత్యేకంగా అభినందిస్తూ పంపిన ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈరోజు కలెక్టరేట్లో జరిగిన ఒక కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాశాఖలో మరువలేని సేవలు అందించి ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులను ఉన్నతలగా తీర్చిదిద్ది వారికి సరైన మార్గదర్శకత్వం వహించిన వీరి సేవలను అందరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. తదుపరి రాష్ట్ర విద్యాశాఖ వారు ప్రతినెల రిటైర్ అయ్యేటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు పంపే కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఈ నెలలో పదవీ విరమణ పొందబోతున్న ఏడుగురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ పంపిన ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి .నాగలక్ష్మి ్మ,, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజ శేఖర్, సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## త్రివేణి స్కూల్లో మహాత్మా గాంధీ వర్ధంతి

లక్ష్మీదేవిపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:



త్రివేణి స్కూల్లో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి స్కూల్ డైరెక్టర్ జి. జగదీశ్ మాట్లాడుతూ... మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యం, క్రమశిక్షణ విలువలు నేటి విద్యార్థులు జీవితంలో అనుసరించాలని సూచించారు. గాంధీజీ సిద్ధాంతాలు దేశ అభివృద్ధికి మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సి.ఆర్.ఓ మురళీకృష్ణ, ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ సింగ్, మూర్తి, నేతాజీ వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన...

లక్ష్మీదేవిపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:



భద్రాద్రి జిల్లా బి ఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు గారి పిలుపుమేరకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు నేతృత్వంలో లక్ష్మీ ్మదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు అధ్యక్షత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై వేసిన అక్రమ సిట్ విచారణను వెంటనే రద్దు చేయాలని లేనియెడల ధర్నాను మరింత ఉధృతం చేస్తామని లక్ష్మీ ్మదేపల్లి మండల బి ఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లు హెచ్చరించడం జరిగినది. ఈ బూటకపు కేసులు విచారణలు పక్కనపెట్టి ముందు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పనులపై దృష్టి సాధించాల్సిందిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొట్టి వెంకటేశ్వరరావు డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు ఇగ్బాల్ పాషా ప్రశాంతి నగర్ ఉప సర్పంచ్ ఎర్రబడి శ్రీను, శ్రీకాంత్ నాయక్, మాజీ సర్పంచులు తాడూరి రజాక్, కోరం చంద్రశేఖర్, పొదిలి వెంకటాచలం మండల బి ఆర్ఎస్ నాయకులు రాజావరపు మురళి, కల్లుగడ్డ సురేష్, పరిపూర్ణ చారి, లాల్ తండా శీను, గట్టిగుట్ట వెంకటేష్, గడ్డి గుట్ట రవి, హరిచంద్, హేమ్ల, రేగల రమేష్, బావోజి తండ రమేష్, హుస్సేన్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీఎం కప్ మండల సాయి క్రీడా పోటీలు

పాల్వంచ టౌన్, జనవరి 30 ప్రభాతవార్త:



పాల్వంచలోని సోషల్ వెల్ఫేర్ బాలుర పాఠశాల, కళాశాలలో సీఎం కప్ ఆటల పోటీలను ఈ నెల 31 వ తేదీన శనివారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్టు పాల్వంచ మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీరామ్ మూర్తి తెలిపారు. పాల్వంచలో నీ ఆయన కార్యాలయంలో శుక్రవారం పీడీ లతో లతో నిర్వహించిన సమావేశాలో మాట్లాడుతూ ... పట్టణ మండలంలోని వివిధ పాఠశాలలలో పంచాయతీ వారీగా పోటీలు నిర్వహించి ఎంపిక చేసిన కబడ్డీ కోకో వాలీబాల్ అతెంటిక్స్ తదితర పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు మండల స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

### - ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య

కొత్తగూడెం, జనవరి 30 ప్రభాతవార్త:



జిల్లాలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శక వాతావరణంలో సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు పూర్తి బాధ్యతతో తమ విధులను నిర్వర్తించాలని మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య సూచించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై ఏఈఓలు, తహసీల్దార్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు (ఎఫ్ఎస్టీ), స్టాటిక్ సర్వైలెన్స్ టీములు (ఎస్ఎస్టీ), వీడియో సర్వైలెన్స్ టీములు (విఎస్టీ), వీడియో వ్యూయింగ్ టీములు (వివీటీ)లతో కలిసి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు - 8, స్టాటిక్ సర్వైలెన్స్ టీములు - 8, వీడియో సర్వైలెన్స్ మరియు వీడియో వ్యూయింగ్ టీములు, జీఎస్టీ అధికారులు - 8 మంది, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్లు (ఏఈఓలు) - 10 మందిని నియమించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్‌ను కట్టుదిట్టంగా అమలు చేస్తూ, ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘన జరిగితే తక్షణమే చర్యలు తీసుకునే విధంగా అన్ని బృందాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య మాట్లాడుతూ, అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా కఠిన నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం, బహుమతులు తదితర ప్రలోభకర అంశాల పంపిణీని అడ్డుకునేందుకు ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ బృందాలు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చులు, ప్రచార సామగ్రి, ర్యాలీలు, సభలు, పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం వంటి అన్ని అంశాలపై సమగ్ర అవగాహనతో పర్యవేక్షణ జరగాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతి అభ్యర్థి ఖర్చును ఖచ్చితంగా నమోదు చేసి, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఖర్చుల ఖాతాలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఉన్న అన్ని బృందాలు ప్రతిరోజూ నిర్వహించిన తనిఖీలు, స్వాధీనాలు, నమోదైన కేసులు తదితర వివరాలతో కూడిన రోజువారీ నివేదికలను తప్పనిసరిగా సమర్పించాలని, చేపట్టిన ప్రతి చర్యను ఖచ్చితంగా నమోదు చేసి స్వాధీనాల వివరాలను అధికారిక రికార్డుల్లో పొందుపరచాలని ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎటువంటి చిన్న నిరక్ష ్యంl చోటు చేసుకోకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లు, వివిధ బృందాల సభ్యులు పాల్గొన్నారు.



# సీఎం కప్ క్రీడల బహుమతి ప్రధానం

## - ఖమ్మం ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి

## - కబడ్డీ క్రీడాకారులకు విషెస్

**ఖమ్మం అర్బన్, జనవరి 3(ప్రభాతవార్త):**

గత రెండు రోజులుగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ స్థాయి సీఎం కప్ క్రీడల్లో విజేతలకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పూనకోలు నీరజ డిప్యూటీ మేయర్ ఫాతిమా డివైస్ ఓ సునీల్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాస్ రావు, అసిస్టెంట్ కమిషనర్ అనిల్, మండల విద్యాశాఖ అధికారిని శైలజలక్ష్మి ౖ, టూ టౌన్ సిఐ బాలకృష్ణ, అథ్లెటిక్స్ కోచ్ గౌస్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారని ఖమ్మం కార్పొరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బియ్యనీ కృష్ణయ్య ఓ ప్రకటనలో తెలియజేశారు ..విజేతలు..వాలీబాల్ బాయ్స్ విన్నెర్స్ జడ్.పి.హెచ్.ఎస్ కొత్తగూడెం ,రన్నర్స్ కేంద్రీయ విద్యాలయం, గాల్స్ విన్నెర్స్ , ఎస్పీ స్టేడియం ఖమ్మం, రన్నర్స్ కేంద్రీయ విద్యాలయం , కోకో బాయ్స్ విన్నర్స్ కానాపురం రన్నర్స్ ఎస్ఎఫ్ఎస్ ఖమ్మం, గర్ల్స్ విన్నర్స్ కోకో జిహెచ్ఎస్ ఎన్ఎస్పీ



కెనాల్ , బ్రదర్స్ ఎస్ ఎఫ్ ఎస్ ఖమ్మం, చెస్ విన్నెర్స్ రన్నర్ ఎం నిత్యం బాయ్స్ విన్నర్ ఏ అనీష్ సూర్య రన్నర్ అక్షయ్ కుమార్, కబడ్డీ గర్ల్స్ విన్నెర్స్ రామన్నపేట ఎన్ఎస్పి కెనాల్ , రన్నర్స్ కేంద్రీయ విద్యాలయం, కబడ్డీ బాయ్స్ విన్నెర్స్ దిలీప్ అండ్ టీం, రన్నర్స్ షేక్ సాయద్ అండ్ టీం, ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అఫీషియల్స్ పారిజాత, లాలయ్య, నాగుల మీద, రాము, రోజా, విజయకుమారి, సంపత్, నాగప్రసాద్, మల్లయ్య, నాగేశ్వరరావు, నాగరాజు, రజిత, సిఎం కప్ కోఆర్డినేటర్ ఆదర్శ్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారని వారు తెలియజేశారు.




# అప్పటి దాకా మహారణ్యం!!

## - ఆ నాలుగు రోజుల్లో అది జనారణ్యం!!

## - సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గిరిసింహారావు

**ఖమ్మం, వైద్య విభాగం,జనవరి30(ప్రభాతవార్త):**



ఖమ్మం జిల్లా కేంద్రంలో 30 సంవత్సరాలుగా ఆర్టీసీకి సేవలు అందిస్తూ అదేవిధంగా 20 పర్యాయాలు జనజాతర వనజాతర సమ్మక్క సారక్క జాతర అయిన మేడారంలో తనదైన శైలిలో సేవలు అందిస్తూ ఎంతోమంది భక్తులకు సేవలు అందించి ఉత్తమ డాక్టర్గా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవార్డు అందుకున్న సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గిసింహారావు మేడారం జాతరలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తు అనుభూతితో తన కలం నుండి జారువారిన కొన్ని అక్షరమాల..

*తరతరాల గిరిజన సాంప్రదాయాల ప్రత్యక్ష సాక్షి లా చుట్టూ సమున్నత పర్వత శ్రేణులు!*
*అంతర్యాలలో అంతరాలెందుకన్నట్టు ఏకలవ్యుల్ని సైతం ఆత్మీయంగా పెనవేసుకున్నట్టున్న విశాల వక్ష వృక్ష "ద్రోణులు"!!*
*అప్పటి దాకా మహారణ్యం!!*
*ఆ నాలుగు రోజుల్లో అది జనారణ్యం!!*
*అది మాఘ పూర్ణి!*
*చల్లని చందమామకి ఎర్రని బొట్టు పెడుతుంది ఇక్కడి పౌరుషారుణి!!*
*ధూళిమేఘాలు రాల్చే చిరుజల్లుల్లా అక్కడక్కడ చిరుపల్లెలు!*
*జనప్రభంజనం తాకిడికి ఆగకుండా వూగిపోతున్న లేమల్లెలు!!*
*భక్తి శిఖరం ఎగసి ఎగసి లావాలా ప్రవహించినట్టు....*
*పల్లె పల్లె కదిలి కదిలి కడలి లా ప్రభవించినట్టు.....*
*తండోపతండాలుగా తరలుతున్న గిరిజనతండాలు!*
*ఈ భక్తజనకోటి పై నీ ఎర్రటి కొంగుకప్పి కాపాడుతున్న ఘనదేవతా!*
*వనదేవతా! నీకు శతకోటి దండాలు!!*
*తమకు తాముగా వచ్చి....*
*తమ వెంట అన్నీ తెచ్చి....*
*ఏ వసతినీ ఆశించిక...*
*ఏదీ అసహ్యమని తలంచక.....*
*వెదురుకొమ్మలే నివాసాలై....*
*ఎడ్ల బండలో వనప్రవాసాలై....*
*అది స్వయం సేవకి నిదర్శనం!*
*అడుగడుగూ శ్రమ సంస్కృతి దర్శనం!!*
*అందరికి అడవి మాత్రమే!*
*తరచిచూస్తే భిన్న సంస్కృతులని కలగలిపే అంతస్సూత్రమే!!*
*అరణ్యమంతా హిరణ్యసందోహమే....*
*బెల్లపు మడుగుల్లో అడుగుల్లు....*
*వ్యక్తి వరుడై భక్తి వధువై కలిసి నడిచే పారాణిపాదాల వరవళ్ళు!*
*హృదయ నిర్మలత్వానికి నెలవిది....*
*మనిషిని సాదరంగా స్వీకరించే ప్రకృతి వొడియిది!*
*గత చరితపు వ్యథ కథనానికి జ్ఞాపి!*
*గ్రామగ్రామాన సంగ్రామస్ఫూర్తికి పీఠి!!*
*మేడారం....ఆదివాసీ కాశీ!*
*ఆనందపారవశ్యపు నిలువెత్తు రాశి!!*
*మేడారం....అదోక వీరనారీ కుంకుమ భరి!*
*ఇప్పటికి వినబడుతున్న అణగారిన రణవేద!!*
*ఓ యోధ అస్తమయాన....రవి మింగిన యుద్ధమేఘం...*
*తిరిగి తూర్పున ప్రసవించిన రుధిర గా!!*
*మేడారం....అది ద్వైవార్షిక తిరుపతి!సకల గిరిజనావళికది ఘనాతిథి!!*
*ఫలశృతి.....*
*ఇక..... మూఢనమ్మకమంటారా..... ఎవరిది?*
*ఒక అఖండ విశ్వాసపు గెలుపది.*

# భరత్ స్కూల్లో గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు..

## - విద్యార్థుల్లో దేశభక్తి

## - గాంధీజీ ఆశయాలకు అద్దం పట్టిన భరత్ స్కూల్ కార్యక్రమం..

## - మోన నివాళులతో ఘన స్మరణ

**మధిర నియోజకవర్గప్రతినిధి, ప్రభాతవార్త :** భరత్ స్కూల్లో మహాత్మా గాంధీకి ఘన నివాళులుభరత్ స్కూల్ నందు మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీమతి విద్యాలత వెంకటరెడ్డి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారత దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ చేసిన త్యాగాలు, సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. అహింస, సత్యం, త్యాగం వంటి గాంధీజీ ఆదర్శాలు భావి భారత తరాలకు మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం గాంధీజీని స్మరించుకుంటూ రెండు నిమిషాల పాటు మోనం పాటించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు , ఉపాధ్యాయులు ఉమాదేవి, ఇంచార్జీలు కటికల రవీంద్రారెడ్డి, స్రవంతితో పాటు ఉపాధ్యాయ ఉపాధ్యాయినులు పాల్గొని గాంధీజీకి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేలా సాగింది.



# డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించండి

## - విలేకరుల సమావేశంలో ఇల్లు కోల్పోయిన బాధితుడు

**ఖమ్మం గాంధీ చౌక్ ప్రభాతవార్త జనవరి 30:**



ఇటీవల ఖమ్మం నగరంలోని 28 డివిజన్, ప్రకాష్ నగర్ లో 63 ఫీట్ల రోడ్డు విస్తరణలో భాగంగా ప్రవేట్ స్థలంలో 48 గజాల ఖాళీ స్థలం కొనుగోలు చేసి నిర్మించిన తన ఇల్లును అధికారులు కుల్చి,వేసి తనకు అన్యాయం చేశారని కూల్చిన ఇంటిని ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఆదుకొని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని బాధితుడు చెరుకుపల్లి బాలు విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. శుక్రవారం తన ఇంటి స్థలం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్, రెవెన్యూ అధికారులు తప్పుడు సర్వే చేసి తన ఇల్లు పోయేందుకు కారణం అయ్యారని బాధితుడు ఆరోపించారు. కూలి పని చేసుకుంటూ కూడా పెట్టుకున్న డబ్బులతోటి కొనుగోలు చేసిన స్థలం పోవటం తన అన్యాయం జరిగిందని కన్నీటి పర్యంతం చెందారు. ప్రభుత్వం తనను ఆదుకోకపోతే తన కుటుంబం రోడ్డున పడే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు తనకు అద్దె ఇళ్లల్లో కిరాయి చెల్లించే ఆర్థిక స్తోమత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు జరిగిన అన్యాయంపై అధికారులు తగు విచారణ చేసి తనకు న్యాయం చేకూర్చాలని వేడుకున్నాడు.

# స్మార్ట్ కిడ్జ్ లో అంబరాన్నంటిన క్రీడా సంబురం

## - స్మార్ట్ కిడ్జ్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన జిల్లా క్రీడా అధికారి సునీల్ రెడ్డి

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 30, ప్రభాతవార్త :**



స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం క్రీడా సంబురాలు అంబరాన్నంటాయి. పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య పర్యవేక్షణలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ విద్యార్థుల క్రీడా నైపుణ్యాలకు నిదర్శనంగా నిలిచాయి. తొలుత ముఖ్య అతిథి జిల్లా క్రీడాబివృద్ధి అధికారి తుంబూరు సునీల్ రెడ్డి క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఎస్ డి ఓ సునీల్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడా స్ఫూర్తితో అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో రాణించాలని విద్యార్థులకు



పిలుపునిచ్చారు. చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహించడానికి పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ పట్ల అభినందనలు తెలిపారు. గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని కోరారు.స్మార్ట్ కిడ్జ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి క్రీడా పోటీలలో పతకాలు సాధించడం హర్షనీయమన్నారు. పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా వార్షిక స్పోర్ట్స్ మీట్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థులు దాదాపు 270 మంది వివిధ పోటీలలో తమ సత్తా చూపుతున్నారని పేర్కొన్నారు. చదువుతోపాటు అన్ని రంగాలలో తమ పాఠశాల విద్యార్థులను ఉన్నతంగా రాణించేలా తీర్చిదిద్దుతున్నామని తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడలలో నిర్వహించిన పోటీలలో విద్యార్థులు పోటాపోటీగా పాల్గొన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియా పీవీ కాలనీలో మసీదు ప్రారంభోత్సవం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30:



మణుగూరు ఏరియా పీ వీ కాలనీ లో ఆధునికరించిన మహమ్మదీయ మసీదు భవనాన్ని ఏరియా జీఎం దుర్గం రామచందర్ గురువారం రాత్రిముస్లిం సోదరులతో పాటు ఏరియా అధికారులు, కార్మిక సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మసీదు కమిటీ ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ ఓ టు జీఎం బి శ్రీనివాసచారి, డి జి ఎం (సివిల్) శివప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకట రామారావు, ఎం లింగ బాబు, కూనవరం సర్పంచి ఏనిక శ్వేతా, కార్మిక సంఘాల నాయకులు వై రాంగోపాల్ రాం నరసయ్య, వత్సవాయి కృష్ణంరాజు,ఎం శ్రీనివాస్, వి వెంకటరత్నం, కోడిపెల్లి శ్రీలత, షేక్ మస్తాన్, భూక్యా కిషన్, షేక్ మస్తాన్, యస్ డి నా సర్ పాషా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రహీం,జీవరత్నం, ఉప సర్పంచ్ మనోజ్, టిఆర్ఎస్ నాయకులు కలగూర శంకర్, మహమ్మదీయ మసీదు కమిటీ సభ్యులు ఎండి హబీబ్, షేక్ అబ్దుల్ రవూఫ్, ఎండి పర్వేజ్, ఎండి షాబుద్దీన్,ఎండి అమీన్, మాజీ కార్మికులు గయా సద్దీన్, సర్దార్ మత ప్రబోధకులు ఇస్మాయిల్,కరీముల్లా, మోహిన్, నూర్ అహ్మద్, యాకూబ్ పాషా, షేక్ కుద్దూస్, ఖాజామియా, సలీం ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్‌పై సిట్ విచారణ నిలుపుదల చేయాలి

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా**

**- మణుగూరులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30:



మాజీ ముఖ్య మంత్రి కే సీ ఆర్ పై సిట్ విచారణ నిలుపుదల చేయాలంటూ డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా మణుగూరు అంబేద్కర్ సెంటర్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పినపాక మాజీ శాసనసభ్యులు, ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు భారీ ఆందోళన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయ కక్ష తోనే కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కు సిట్ అధికారులతో నోటీసులు ఇప్పించిందని అన్నారు. ఈ విచారణ ఆపకుంటే బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున



ఆందోళన కార్యక్రమాలు ఉధృతంగా నిర్వహిస్తామని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ పెద్ద పెట్టున నినదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, పోశం నరసింహారావు, అడపా అప్పారావు, ఎడ్ల శ్రీనివాస్, అక్కి నరసింహారావు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిపై అవగాహనా సదస్సులు

అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 30:



కుష్టు వ్యాధిగ్రస్తుల దినోత్సవం సందర్భంగా మండలంలోని, అశ్వాపురం,మొండికుంట గ్రామంలో ఆరోగ్య శాఖ వారు, కుష్టు నిర్మూలన అవగాహన కార్యక్రమాలు,సదస్సులు నిర్వహించారు.జనవరి 30 ను మహాత్మాగాంధీ కుష్టు వ్యాధిగ్రస్తులకు చేసిన సేవలకు గుర్తింపుగా దేశవ్యాప్తంగా కుష్టు వ్యాధిగ్రస్తుల దినోత్సవం జరుపుకుంటారు.కుష్టు వ్యాధిగ్రస్తుల దినోత్సవం (కుష్టు వ్యాధి నిరోధక దినోత్సవం)ను పాటించటం జరుగుతుంది. అశ్వాపురం మండల వైద్యాధికారి సంకీర్తన ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ వారు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుష్టు వ్యాధిపై ప్రజలలో అవగాహన కల్పించడం,వ్యాధిగ్రస్తుల పట్ల ఉన్న అపోహలు,వివక్షను తొలగించడమే ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం అని వారు తెలియజేశారు.కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల మానవీయ దృక్పథం చూపాలని,వారిని సమాజంలో గౌరవంతో చేర్చుకోవాలని ఆరోగ్య శాఖ పిలుపునిచ్చింది. ఈ సదస్సులో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి ,తగిన మందులు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ మర్రి సంధ్య,కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ,ఏఎన్ఎం లలిత కుమారి, ఎంఎల్ పిఎచ్ దేవి ,ఆశా వర్కర్ కృష్ణవేణి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**- మండల కేంద్రంలో**

అశ్వాపురం గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కుష్టు వ్యాధి అవగాహన ప్రచారంలో ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ సదర్ లాల్ మండల వైద్యాధికారి సంకీర్తన, పంచాయతీ కార్యదర్శి దాసరి మల్లేశం పీ.హెచ్.ఎన్ పుష్ప లత,హెచ్.వి శ్యామ లత,ఎ.ఎన్.ఎంలు ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిట్ విచారణ కక్ష సాధింపు చార్యే

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డి**

పినపాక,ప్రభాతవార్త,జనవరి 30:



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,కేటీఆర్ తో పాటు బిఆర్ఎస్ నాయకులకు సిట్ నోటీసులు ఇవ్వటాన్ని బిఆర్ఎస్ నాయకులు ఖండించారు.ఈ సందర్భంగా శుక్రవారం ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో ఆ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలతో నిరసన దీక్ష చేపట్టారు.మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను చేసేది విచారణ కాదని,ఇది ప్రతీకారమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ కక్షసాధింపు రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను దాచిపెట్టేందుకు,పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ తరహా విచారణలు చేపడుతున్నారని అయన తీవ్రస్థాయిలో విమర్శించారు.విచారణల పేరుతో మాజీ ముఖ్యమంత్రి,మాజీ మంత్రులకు,నాయకులకు నోటీసులు ఇవ్వడం కక్షసాధింపు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. ప్రతీకార చర్యలేనని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం ఎప్పటికి పదిలంగా ఉంటుంది అని,నోటీసులు,బెదిరింపులతో తెలంగాణ గత చరిత్రను చెరిపివేయలేరని స్పష్టం చేశారు.తెలంగాణ ఉద్యమాన్ని,రాష్ట్ర ఆత్మగౌరవాన్ని అవమానించే ప్రయత్నాలు చేస్తే తెలంగాణ ప్రజలే తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. రాజకీయ దురుద్దేశపూరిత చర్యలను భారత రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు.ప్రజల పక్షాన నిలబడి, ప్రజల గొంతుకగా అన్యాయ పాలనకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్తిబాబు, సీనియర్ నాయకులు భవాని శంకర్,దాట్ల వాసు బాబు,మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ,మాజీ పి ఏ సి ఎస్ చేర్మెన్ రవి శేఖర్ వర్మ,మాజీ ఎంపీటీసీ చింతపంటి సత్యం, టిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు,కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.




# వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30:





ములుగు జిల్లాలోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం శ్రీ సమ్మక్క, సారలమ్మ మహా జాతరలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం భక్తి శ్రద్ధలతో అడవి తల్లులను దర్శించుకుని తన నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం అక్కడే జాతర కు హాజరైన మంత్రి సీతక్క, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరం వెంకటేశ్వర్లు జానంపేట ఉప సర్పంచ్ దాట్ల రాజేష్ , కొరస బాలకృష్ణ , ఏడుళ్ళ యేసు బాబు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వనదేవతల జాతరలో పోటెత్తిన భక్తజనం

- మినీ మేడారంలో వనదేవతలకు భక్తులు ప్రత్యేక పూజలు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30:** మండలంలోని తోగూడెం



గ్రామం వద్ద మినీ మేడారం శ్రీ సమ్మక్క,సారలమ్మ తల్లి జాతరలో శుక్రవారం భక్తజనం పోటెత్తారు. పినపాక, భద్రాచలం, కొత్త గూడెం, ఇల్లందు, అశ్వారావుపేట నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి ఆదివాసీ గిరిజనుల ఆరాధ్య దైవాలు వనదేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు. అత్యంత భక్తి శ్రద్దలతో అడవి తల్లులకు నిలువెత్తు బంగారం, పసుపు కుంకుమలుచెల్లించుకున్నారు అడవి తల్లులు గద్దెల పై కొలువు తీరడంతో భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల తో వన మంతా నిండి కిక్కిరిసిపోయింది. పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, భద్రాచలం కోర్ట్ మెజిస్ట్రేట్ , మణుగూరు ఇన్చార్జి మేజిస్ట్రేట్ శివనాయక్ లు అమ్మ వార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. అడవి తల్లులను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడం తో ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు కల్పించారు. మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మణుగూరు, ఏడూళ్ల బయ్యారం, అశ్వాపురం సీఐలు పాటి నాగబాబు, వెంకటేశ్వర్లు, అశోక్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఎస్సైలు నగేష్, శ్రావణ్ కుమార్ లు తమ సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

## - మాస్ లైన్ ప్రజా పంథా పార్టీలో చేరికలు

**గుండాల, జనవరి 30 ప్రభాతవార్త :**

అమరవీరుల ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ పేద ప్రజల అభ్యున్నతికయి ప్రతి కార్యకర్త పనిచేయాలని అమరవీరుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద పార్టీ డివిజన్ నాయకులు శంకరన్న అన్నారు.మండలం లోని కాచనపల్లి గ్రామం నుండి శుక్రవారంప్రజా పంథా పార్టీలో రెండు కుటుంబాలు.యనగంటీ రమేష్.పూనం నాగరాజు.లు చేరడం జరిగింది. ప్రజాపంద పార్టీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకరన్న. పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. శంకరన్న, ఈసం చంద్రన్నలు మాట్లాడుతూ. భూమికోసం భుక్తి కోసం పెద ప్రజల విముక్తి కోసం పోరాడుతు. అమరవీరుల త్యాగాలు. గిరిజన గిరిజనేతర ప్రజలకు విద్య, వైద్యం,



తాగునీరు సాగునీరు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు కావాలని అమరవీరులు కోరుకున్నారు. ఆ తెగల బాటలోనే ఆ రాజకీయ సిద్ధాంతాల వెలుగులో (ప్రజా పంథా) ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని. ఆ వెలుగులో ముందుకు నడిచి నప్పుడే అమరవీరుల ఆశయాలు నెరవేరుతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో. అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏ ఐ యూ కె ఎస్ జిల్లా అధ్యక్షులు ఎంకన్న. మండల నాయకులు బోర్ర ఎంకన్న. యనగంటి గణేష్. పూణేం మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# 2వ వార్డు నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా కటకం పద్మావతి

**ఇల్లందు అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త :**

పట్టణం లోని 2వ వార్డు నుంచి బి ఆర్ ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసినట్టు అభ్యర్థి కటకం పద్మావతి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఓటరు సోదరీ సోదరీమణులకు నేను అందరికీ సుపరిచితమైన వ్యక్తిగా మీరు నన్ను మారో ఒక్కసారి ఆశీర్వదించి మీ యొక్క అమూల్యమైన ఓటును నాకు కేటాయించిన గుర్తు పైన ఓటు వేసి నన్ను గెలిపించవలసిందిగా కోరారు.



# 22వ వార్డు ప్రజలు ఆశీర్వదించండి

**ఇల్లందు అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త:**

ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో 22వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్న . వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కొర్లపాటి శివ కిరణ్ కోరారు. శుక్రవారం తాను 22వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందని, వార్డు ప్రజలు తనకు ఓట్లు వేసి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాను పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం జరిగిందని, వార్డు ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా తన కష్టంలో భావించి వారికి అండగా నిలిచానని పేర్కొన్నారు. వార్డు ప్రజలు ఆలోచించి వారి పక్షాన



నిలిచే తనను గెలిపించాలని అభ్యర్థించారు.

# ఇల్లందులో హోరెత్తిన నామినేషన్ల పర్వం

## - చివరి రోజు వెల్లువెత్తిన అభ్యర్థులు..

## - 24 వార్డులకు 319 నామినేషన్లు దాఖలు

## - గులాబీ, హస్తం పార్టీల భారీ ర్యాలీలు..

## - ఇల్లందులో పతాక స్థాయికి చేరిన ఎన్నికల వేడి

**ఇల్లందు, జనవరి 30 ప్రభాతవార్త:**



ఇల్లందు మున్సిపాలిటీ ఎన్నికల రణక్షేత్రం సిద్ధమైంది. నామినేషన్ల స్వీకరణకు చివరి రోజైన శుక్రవారం ఇల్లందు పట్టణం జనసంద్రాన్ని తలపించింది. మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ వ్యూహప్రతివ్యూహాలతో రంగంలోకి దిగడంతో పోటీ రసవత్తరంగా మారనుంది.

## - హోరెత్తిన నామినేషన్ల కేంద్రాలు

మొదటి రోజు కేవలం ఒక్క నామినేషన్ తో మందకొడిగా ప్రారంభమైన ప్రక్రియ, ముగింపు నాటికి ఉప్పెనలా మారింది. రెండో రోజు 88 నామినేషన్లు దాఖలు కాగా, చివరి రోజు ఏకంగా 230 నామినేషన్లు దాఖలయ్యాయి. పట్టణంలోని 24 వార్డులకు గాను మొత్తం 319 నామినేషన్లు దాఖలు కావడంతో అభ్యర్థుల మధ్య పోటీ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది.

## - పోటాపోటీగా భారీ ర్యాలీలు

శుక్రవారం ఉదయం నుంచే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులు, వేలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీలు నిర్వహించాయి. డప్పు వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్లు, పార్టీ జెండాల రెపరెపలతో



పట్టణ పురవీధులు మార్మోగాయి. ప్రధాన కూడళ్లన్నీ ఆయా పార్టీల రంగులతో నిండిపోయాయి. అభ్యర్థులు తమ బలాన్ని నిరూపించుకునేలా భారీ జనసమీకరణతో నామినేషన్ కేంద్రాలకు తరలి వెళ్లారు.

## - రెబల్స్ సెగ.. స్వతంత్రుల జోరు

ప్రధాన పార్టీల బిఫారమ్ ల కోసం తీవ్ర పోటీ నెలకొనడంతో, టికెట్ దక్కని పలువురు నేతలు ఖిరెబల్ఖి అభ్యర్థులుగా బరిలో నిలిచారు. వీరితో పాటు భారీ సంఖ్యలో స్వతంత్రులు (ఇండిపెండెంట్స్) కూడా నామినేషన్లు దాఖలు చేయడంతో, ఓట్ల చీలిక ఎవరి కొంప ముంచుతుందో అన్న ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో నెలకొంది.

## - పోలీసుల భారీ బందోబస్తు:

నామినేషన్లు చివరి రోజు కావడంతో భారీగా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. పట్టణంలో ఎన్నికల సందడి వేల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి వెంకన్న బాబు, సిఐ తాటిపాముల సురేష్ బందోబస్తును పటిష్టం చేశారు.






# ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# విద్యార్థులు ఉన్నత చదువులే లక్ష్యంగా ముందుకు సాగాలి : ఐటిడిఏ పిఓ

## - విద్యార్థుల మెనూ మౌలిక స్వస్థతలపై ఆరా

**గుండాల, జనవరి 30 ప్రభాతవార్త:**



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, గురుకులాలు, ఈఎంఆర్ఎస్, వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు మంచి వసతి సమయానుకూలంగా మెనూ ప్రకారము భోజనము అందించడమే కాక అన్ని కాలాలలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం గుండాల మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించి ఈఎంఆర్ఎస్, గురుకుల కళాశాల, గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల, బాలుర వసతి గృహాన్ని, మామ కన్నులోని ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి కళాశాల పరిసరాలు, పాఠశాలల్లోని తరగతి గదులు, స్టోర్ రూమ్ లు పరిశీలించి, విద్యార్థినీ విద్యార్థులకు అందుతున్న వసతి సౌకర్యాల గురించి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పి ఓ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీపించడంతో విద్యార్థిని, విద్యార్థులను ఎవరిని ఇండ్లకు పంపకూడదని, ఉపాధ్యాయులు ఎవరు సెలవులు పెట్టకూడదని అన్నారు. రాత్రిపూట స్టడీ అవర్స్ జరుగుతూ ఉండాలని, సబ్జెక్టులలో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు కొన్ని సూచనలు ఇస్తూ పరీక్షలు దగ్గర పడుతున్నందున తప్పనిసరిగా విద్యార్థులు బాగా చదవాలని, సబ్జెక్టులలో ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత ఉపాధ్యాయులకు తెలియజేసి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ సక్రమంగా జరగాలని అన్నారు. డ్రాప్ అవుట్ పిల్లలు ఉంటే వెంటనే వారిని తీసుకొని రావాలని అన్నారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ఎక్కువ శాతం పిల్లలతోటే గడపాలని అన్నారు. ఇంటర్మీడియట్ చదివే పిల్లలు జీవితంలో ఒక గోల్ ఎంచుకొని తప్పనిసరిగా కెరీర్ గైడెన్స్ కు సంబంధించిన అంశాలను దృష్టిలో పెట్టుకొని దానికి తగ్గట్టు ప్రిపేర్ కావాలని, సంబంధిత ఉపాధ్యాయులు లెక్చరర్లు ప్రతిరోజు పిల్లలకు 10వ తరగతి పరీక్షలకు సన్నద్ధం చేస్తూ, కెరీర్ గైడెన్స్ కు సంబంధించిన అంశాలు కూడా వారికి అవగాహన కల్పిస్తూ ఉండాలని, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విద్యార్థుల యొక్క చదువు సక్రమంగా జరిగేలా చూడాలని,విద్యార్థుల యొక్క భవిష్యత్తు పదవ తరగతి ఉత్తీర్ణులు అయితేనే వారు అనుకున్నది సాధించడానికి మార్గం సులభం అవుతుందని, అ దిశగా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకుంటూ వారికి సబ్జెక్టులపై భయం పోగొట్టి పదో తరగతి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యేలా చూడాలని, అలాగే ఇంటర్మీడియట్ చదివే విద్యార్థిని విద్యార్థులు నీట్, ఎంసెట్, ఐఐటి, ట్రిబుల్ ఐటీ, కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావాలని, ఎవరైనా విద్యార్థినీ విద్యార్థులు మీకు నచ్చిన క్రీడలలో తర్ఫీదు తీసుకొని అంతర్జాతీయ క్రీడలలో పాల్గొని పథకాలు సాధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి మరియు హెచ్ఎంలు, వార్డెన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మందలపల్లి రాష్ట్రీయ రహదారిపై బిఆరఎస్ నిరసన

### కెసిఆర్‌పై అక్రమ కేసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్

*దమ్మపేట, జనవరి 30 ప్రభాతవార్త:*
మూజ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న రాజకీయ కుతంత్రాలను నిరసిస్తూ మందలపల్లి రాష్ట్రీయ రహదారిపై బిఆరఎస్ నాయకులు శుక్రవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా బిఆరఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ మాట్లాడుతూ ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ప్రజల దృష్టి మళ్లించడానికి బిఆరఎస్ అధినాయకత్వంపై అక్రమ కేసులు బనాయించడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని మండిపడ్డారు. 14 ఏళ్ల పోరాటంతో తెలంగాణ సాధించి, పదేళ్ల పాలనలో రాష్ట్ర రూపురేఖలు మార్చిన అచ్చమైన తెలంగాణ వాది కేసీఆర్ అని అన్నారు. హరీష్ రావు, కేటీఆర్ తర్వాత ఇప్పుడు సాక్షాత్తు కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం వెనుక రాజకీయ కక్ష తప్ప మరేమీ లేదని ఆయన స్పష్టం చేశారు. విచారణ పేరుతో కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేయాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, త్వరలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ సమాజం బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే ఈ రాజకీయ నాటకాలను స్వస్తి పలికి, అక్రమ నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారా మల్లిఖార్జునరావు, రావు జోగేశ్వరావు, గాజుబోయిన యేసు బాబు, అబ్దుల్ జిన్నా, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్‌ల పర్వం

### ఆఖరి రోజు 84 నామినేషన్‌లు

*అశ్వారావుపేట రూరల్, జనవరి 30 ప్రభావార్త:*
అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్‌ల పర్వం శుక్రవారంతో ముగిసింది. పలు పార్టీలకు చెందిన అభ్యర్థులు మొత్తం 22 వార్డులకు గాను పలువురు భారీ ర్యాలీలతో, డప్పు వ్యాయి ద్యాలు, బాణసంచాలు పేల్చుకుంటూ తమ శ్రేణులతో నామినేషన్ కేంద్రాలకు వచ్చారు. తమ మద్దతు దారుతలతో కేంద్రాల వద్ద నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కాగా అశ్వారావుపేట మున్సిపాలిటీకి సంబంధించి ఆఖరి రోజు 84 నామినేషన్‌లు దాఖలు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.










## గాంధీజీ కి ఘన నివాళి

*దమ్మపేట రూరల్ జనవరి 30 ప్రభాతవార్త :*
స్థానిక మండల కేంద్రంలో పాత సెంటర్ మల్కారం రోడ్ లోని



మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆయన వర్ధంతిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు మాట్లాడుతూ గాంధీజీ చూపిన అహింసా మార్గం, సత్యనిష్ఠ నేటి తరానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రాంభద్ర రావు, అత్తులూరి పోసి, కృష్ణ, వినోద్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోయం

*దమ్మపేట రూరల్ జనవరి 30 ప్రభాతవార్త :*



మున్సిపల్ కార్పొరేషన్ వార్డు సభ్యులు కటుకూరి శ్రీదేవి, అజ్మీర అనూష నామినేషన్ కార్యక్రమంలో దమ్మపేట మండలానికి చెందిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం పాల్గొన్నారు.

## పేటలో మహాత్మగాంధీ వర్ధంతి

*అశ్వారావుపేట రూరల్, జనవరి 30 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్తానిక గాంధీబొమ్మ సెంటర్‌లో గల మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి పలువురు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు సమయమంతుల మోహన గంగాధర్ రావు, సెక్రటరీ ఉప్పల పవన్ కుమార్, రావి క్రింది కుమార్ రాజా, జల్లిపల్లి దేవరాజు, కొనిజర్ల ఉమామహేశ్వరరావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, శీమకుర్తి వెంకటేశ్వరరావు, శీమకుర్తి శ్రీనివాసరావు, లోకనాథ్ గుప్తా, సంకా ప్రసాద్, కంచర్ల రామారావు,సత్యవరపు బాలగంగాధర్, తోకల హరీష్ గుప్తా, చారుగుల్ల వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.




# నామినేషన్ దాఖలు చేసిన జూపల్లి రమేష్!!శశికళ

### దుర్గమ్మ గుడిలో నామినేషన్ పత్రాలతో పూజలు

### పట్టణంలో భారీ ర్యాలీ

*అశ్వారావుపేట అర్బన్, జనవరి 30 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపద్యంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, శశికళ దంపతులు రెండు వార్డులకు అధికారికంగా శుక్రవారం నామినేషన్‌లు దాఖలు చేశారు. ఈక్రమంలో ముందుగా నామిన ేషనన్ పత్రాలతో గుర్రాలచెరువు గ్రామ శివారులో వేంచేసి ఉన్న దుర్గమ్మగుడిలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అశ్వారావుపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొనగా గుర్రాల చెరువు నుండి పట్టణంలోని ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, నివాస ప్రాంతాల గుండా ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లా దుతూ అశ్వారావుపేట మున్సిపాలిటీని అభివృద్ధి బాట పట్టించాలంటే అర్హత, అనుభవం ఉన్న అభ్యర్థులను గెలిపిస్తే పట్టణ ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కారం అవుతాయని, జూపల్లి రమేష్, శశికళ దంపతులు ప్రజల మధ్య నుంచే ఎదిగిన నాయకులు. వారి సేవా దృక్పథం అందరికీ తెలుసు అని అన్నారు. ఈ సందర్భంగా జూపల్లి రమేష్, శశికళ దంపతులు మాట్లాడుతూ, తమపై విశ్వాసం ఉంచిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి, ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేసి, అశ్వారావుపేట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసు!!కు వెళ్ళడమే తమ లక్ష ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, సిపిఎం నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.









## 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కట్ల సంతోష్

*వైరా టౌన్ జనవరి 30 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ తొమిదో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కట్ల



సంతోష్ రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవర శ్రీధర్, చెరుకూరి కిరణ్, మునగాల. పుల్లయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు మేదరమెట్ల పూర్ణచంద్రరావు, మండదపు వాసు, కొక్కిరేణి లింగయ్య, గుర్రం పూర్ణ, పాల్గొన్నారు.

## ఒకటో వార్డులో నామినేషన్ వేసిన పమ్మి అశోక్

*వైరా టౌన్ జనవరి 30 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ 01 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వైరా



నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పమ్మి అశోక్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేసినారు. ఈ కార్యక్రమంలో వీరంశెట్టి శ్రీనివాసరావు, వాంకుడోతు భిక్యా, తేజావత్ నాగేశ్వరావు, పువ్వాళ్ళ రాము, గుండెల రవి, గడసందుల దుర్గయ్య, పమ్మి వెంకయ్య, గూగులోతు దుర్గా, కొర్ర వెంకటేశ్వర్లు, షేక్ రహీమ్( పండు), తేజావత్ రాము, తేజావత్ రవి, గూగులోతు ఉపేందర్, తేజావత్ నాగరాజు, బానోత్ కృష్ణా బాబు, షేక్ సలీం, నూనావత్ కృష్ణ, కార్పెంటర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏదునూరి భద్రమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

*వైరా టౌన్ జనవరి 30 (ప్రభాతవార్త)*

వైరా పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీత రాములు మాతృమూర్తి ఏదునూరి భద్రమ్మ ఇటీవల కాలంలో ఆనారోగ్యంతో బాధపడుతున్నారు. శుక్రవారం వారు తుదిశ్వాసవిడిచారు. వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన వైరా శాసనసభ సభ్యులు మాలోతు రాంధాసు నాయక్, ఈ కార్యక్రమంలో వారితో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా వ్యవసాయ మార్కెటు చైర్మన్ బొళ్ళ గంగారావు, డివిజన్ అధ్యక్షుడు పల్లపు రాజు, బండారు నాగరాజు, వేముల కుమార్, పల్లపు శేఖర్, దేవుళ్ళ రాము, వల్లెపు రాము, వైరా కాంగ్రెస్ పార్టీ 3 వ డివిజన్ ఉపాధ్యక్షులు ఏదునూరి శ్రీను (బుజ్జి) తదితరులు నివాళులు అర్పించారు.



## స్టేషన్‌ను తనిఖీ చేసిన వైరా ఏసిపి ఎస్. సారంగపాణి

*తల్లాడ, జనవరి 30, (ప్రభాతవార్త*

తల్లాడ పోలీస్‌స్టేషన్‌ను వైరా ఏసిపి ఎస్. సారంగపాణి తనిఖీ చేశారు. రెండు రోజుల క్రితం వైరా ఏసిపిగా బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా



తల్లాడ పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు. రెండు దశాబ్దాల క్రితం తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసిన నేపథ్యంలో ఆనాటి స్మృతులను ఏసిపి వెంట ఉన్న సిఐ వెంకట ప్రసాద్, ప్రస్తుత ఎస్సై ఎన్. వెంకటకృష్ణతో చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా స్టేషన్‌లో కేసుల విషయంతో పాటు నాయకుల ప్రభావం ఎస్సైను అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. శాంతి భద్రతల విషయంలో రాజీ పడొద్దని ఎస్సైను కోరారు. ఈ సందర్భంగా సిబ్బంది ఏసిపికు తొలిసారిగా వచ్చినందుకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## కామేపల్లి ఏవో తారా దేవి, ఏ ఈ ఓ వేదిత ను సన్మానించిన రైతులు

### వ్యవసాయ అధికారుల సేవలు ప్రశంసనీయం

*కామేపల్లి, జనవరి 30 (ప్రభాతవార్త:*

కామేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి, కామేపల్లి వ్యవ సాయ విస్తరణ అధికారి పి.వేదిత నుశుక్రవారం రైతులు స్థానిక రైతు వేదికలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని తాళ్లగూడెం, ఊ ట్కూరు, కామేపల్లి తదితర గ్రామాలకు చెందిన రైతులు



వారిని సన్మానించారు. బాధ్యతాయుతంగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ రైతులకు అందు బాటులో ఉండి విశిష్ట సేవలు అందిస్తు న్నందుగాను వారిని సన్మానించి వారి సేవలను ప్రశంసించడం జరిగింది. రైతు లకు మెరుగైన సేవలు అందించడం, యూరియా కష్టాలను తొలగించడం, వ్యవ సాయపరంగా రంగ అభివృద్ధికి పాటుపడుతూ అన్నదాతల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వృత్తికే వన్నె తెస్తున్నారని ప్రశంసించా రు. స్వీట్స్ కూడా పంపిణీ చేశారు. ఈ కార్య క్రమం లో రైతులు పుచ్చకాయల వంశీ, తుపాకుల రమేష్, తెల్లబోయిన సురేష్, మల్లికంటి కృష్ణ, శ్రీను పాల్గొ న్నారు

## ప్రతిభతోనే "ప్రపంచ విజేతలౌతారు.. తహశీల్దార్ అరుణ..

*కొణిజర్ల జనవరి 30 (ప్రభాత వార్త :*

క్రమశిక్షణతో కూడిన విద్యాప్రతిభతోనే ప్రపంచ విజేతలు అవుతారుని స్థానిక కొణిజర్ల మండల తాహశీల్దార్ నారపోగు అరుణ వ్యాఖ్యానించారు. స్థానిక కొణిజర్ల మండల పరిధిలో అమ్మపాలెం ముస్లిం మైనారిటీ గురుకుల కళాశాలలో మండల స్థాయి సీఎం కప్ పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కొణిజర్ల మండల తహశీల్దార్ నారపోగు అరుణ హాజరైనారు. ఈ సందర్భంగా మండల సీఎం కప్ చైర్మన్ మండల అభివృద్ధి అధికారిణి వర్ష. క్రీడా పతాకాతి ఎగరవేసినారు. అనంతరం తాహశీల్దార్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థులందరూ మంచి భవిష్యత్తుకు ఉన్నత విద్యను అభ్యసిస్తూనే , మానసిక, శారీరక దారుఢ్యంకోసం ఆటలకు కూడా ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించి, గొప్ప గొప్ప క్రీడాకారులు అందరు కూడా పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య, ఆటలతో కూడిన ప్రతిభను కనబర్చి ప్రపంచ విజేతలుగా ఎదిగినారని, విద్యార్థులు అందరూ కూడా ఉన్నత విద్యను అభ్యసిస్తూనే ఆయా రంగాల్లో మంచి ప్రతిభను అలవర్చుకొని గొప్ప విజేతలుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి



అబ్రహం, మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ జితేష్ షాహిల్, వ్యాయామ ఉపాధ్యాయులు రంజాన్, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, చిన్నమునగాల సర్పంచ్ పూనాటి బాబురావు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.




## బి.ఆర్.ఎస్ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి..

### సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

*వైరా టౌన్ జనవరి 30 (ప్రభాతవార్త)*

భారత రాష్ట్ర సమితి పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య



అన్నారు. శుక్రవారం వైరాలోని వైరా మున్సిపాలిటీ బిఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి పథంలో ఉందంటే బారాసానే కారణమని ఖమ్మం జిల్లాలో పలు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటు పడిందని మున్సిపాలిటీలు అభివృద్ధి పథంలో ముందు ఉండాలంటే టిఆర్ఎస్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ బొచ్చు విజయకుమార్, కట్టా కృష్ణార్జునరావ్, వనమా విశ్వేశ్వర రావు, ధూళిపాల నాగేశ్వరరావు, మండల పట్టణ అధ్యక్షులు బాణాలవెంకటేశ్వరరావు, మద్దెల రవి, లాల్ అహ్మద్, నూకల వాసు, మేదరమెట్ల రాము, అప్ప సురేష్, కారుకొండ బోస్, లింగారావు, వజినేపల్లి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## 20 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు

*వైరా టౌన్ జనవరి 30 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు నామినేషన్ దాఖలుచేశారు. వైరా వెటర్నరీ హాస్పిటల్ లోని రైతు శిక్షణ నామినేషన్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి శ్యాం బాబు మాట్లాడుతూ .. ప్రజాసేవలో ఉండి అనేక సేవా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మన వైరా మున్సిపాలిటీలో తమ వంతు కృషిచేసి ప్రజాసేవ చెయ్యాలని ఆలోచనతో ముందు అడుగు వేస్తున్నాను నా ప్రయత్నానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దలు ప్రముఖులు సంఘాలు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోరుకునే ప్రజల అందరికీ తెలియజేస్తూ మీ అందరి సహకారం సపోర్టు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని. మీరు నేను మన ప్రతి అడుగు ప్రజల కోసం మన ప్రాంత అభివృద్ధి కొరకు మన అందరి ప్రయత్నం కొరకు 20వ వార్డు కౌన్సిలర్ గా అవకాశం కల్పిస్తారని కోరుకుంటున్నాను అని వరలక్ష్మి శ్యాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలోపలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# సత్తుపల్లి మున్సిపాలిటీలో 154, కల్లూరు 159 నామినేషన్‌లు దాఖలు...

**- ముగిసిన నామినేషన్ల ఘట్టం...**

**సత్తుపల్లి జనవరి 30 ప్రభాతవార్త:**





సత్తుపల్లి నియోజకవర్గం లో వచ్చే నెల 11వ తేదీన జరుగుతున్న సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీల ఎన్నికల నామినేషన్ల ఘట్టం శుక్రవారంతో ముగిసింది. సత్తుపల్లి మున్సిపాలిటీలోని 23 వార్డులకు గాను, కల్లూరు మున్సిపాలిటీలో 20 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. నామినేషన్ల ఘట్టం చివరి రోజైన శుక్రవారం అధికార కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి పార్టీలు పై మున్సిపాలిటీలోని అభ్యర్థులను రంగంలో దించడానికి పోటాపోటీగా నామినేషన్‌ల దాఖలు చేశారు. పై రెండు మున్సిపాలిటీలోని బిజెపి పార్టీ ఒంటరిగా అన్ని వార్డులకు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది. సత్తుపల్లి మున్సిపాలిటీలోని నామినేషన్ లో చివరి రోజు నాటికి 154 నామినేషన్లు దాఖలు అయ్యాయి. పార్టీల వారీగా అధికార కాంగ్రెస్ పార్టీ నుండి 50 నామినేషన్ లు దాఖలు చేయగా, బిఆర్ఎస్ పార్టీ నుండి 54 నామినేషన్ లు బిజెపి పార్టీ నుండి 24 నామినేషన్ లో, టిడిపి నుంచి ఒకటి సిపిఎం నుండి ఒకటి , స్వతంత్రులుగా 15 మంది, పార్టీలనుంచి 9 మంది చొప్పున నామినేషన్లు దాఖలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కే నరసింహం తెలిపారు.

**- కల్లూరు మున్సిపాలిటీలో...**

నియోజకవర్గంలో తొలిసారిగా జరుగుతున్న కల్లూరు మున్సిపాలిటీకి నామినేషన్ లో ఘట్టం చివరి రోజు అయిన శుక్రవారం నాటికి 159 నామినేషన్ లు దాఖలు అయ్యాయి. అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీలు పోటా పోటీగా నామినేషన్ లు దాఖలు చేశారు. మున్సిపల్ చైర్మన్ పీఠం జనరల్ ఎస్టీకి కేటాయించడంతో,మున్సిపాలిటీలోని 20 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ పార్టీ నుండి 64 మంది నామినేషన్ల దాఖలు చేయగా, బిఆర్ఎస్ పార్టీ నుండి 64 మంది నామినేషన్ లు దాఖలు చేశారు. బిజెపి పార్టీ నుండి 16 మంది నామినేషన్లో దాఖలు చేయగా, బీఎస్పీ నుండి మూడు నామినేషన్ లు, సిపిఐ నుండి ఒకటి, స్వతంత్రులు ఆరుగురు, ఇతర పార్టీ నుంచి ఐదుగురు చొప్పున నామినేషన్ లో దాఖలు చేసినట్లు కల్లూరు మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి తెలిపారు.

# భయభ్రాంతులకు గురి చేస్తున్న ఫైనాన్సర్లు

**- అడ్డగోలు దౌర్జన్యం**

**- అక్రమంగా ఇళ్లలోకి చొరబడి సామాన్లు బయటకు లాగుతున్న సిబ్బందిని అడ్డుకున్న గ్రామస్తులు**

**కల్లూరు, జనవరి 30, ప్రభాతవార్త:**









ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలపై అమానుష ప్రవర్తన ఎన్ఎస్పి ఎస్టీ కాలనీలో కలకలం రేపింది. కల్లూరు మండలం ఎన్ఎస్పి ఎస్టీ కాలనీలో ఏ యు ఫైనాన్స్ సంస్థ సిబ్బంది వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా లోన్ బకాయి చెల్లించలేకపోయిన కుటుంబాలపై ఫైనాన్సర్లు హద్దులు దాటి దౌర్జన్యానికి పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. స్థానికుల వివరాల ప్రకారం.... ఏ యు ఫైనాన్స్ సంస్థ ఎన్ఎస్పి ఎస్టీ కాలనీలోని పలువురు పేద కుటుంబాలకు లోన్లు మంజూరు చేసి నెలకు ఒకసారి, కొన్నిసార్లు 15 రోజులకోసారి వడ్డీతో సహా వసూళ్లు చేస్తోంది. అయితే ఇటీవల ఒక మహిళ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండటంతో లోన్ బకాయి చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో కొంత గడువు ఇవ్వాలని కుటుంబ సభ్యులు ఫైనాన్స్ సిబ్బందిని వేడుకున్నప్పటికీ వారు ఏమాత్రం కనికరం చూపలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇదే సమయంలో లోన్‌కు షూరిటీగా ఉన్న వ్యక్తి ఇంట్లోకి ఫైనాన్స్ సిబ్బంది అక్రమంగా చొరబడ్డారని సమాచారం. ఆ వ్యక్తి ఇంట్లో లేని సమయంలో టీవీ, గ్యాస్ సిలిండర్, ఫర్నిచర్ తదితర గృహోపకరణాలను బలవంతంగా బయటకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారని స్థానికులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కాలనీ వాసులు సంఘటనా స్థలానికి చేరుకుని అడ్డుకోవడంతో ఫైనాన్స్ సిబ్బంది దౌర్జన్యంగా ప్రవర్తించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లోన్ కడతామని పలుమార్లు ప్రాధేయపడినప్పటికీ ఫైనాన్స్ సిబ్బంది బెదిరింపులకు పాల్పడుతూ, బాధితుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే వ్యాఖ్యలు చేశారని బాధితులు వాపోయారు."మీరు చనిపోతే ఇన్సూరెన్స్ వస్తే మాకు సరిపోతుంది" వంటి అమానుష వ్యాఖ్యలు చేసి మానసిక వేదనకు గురిచేశారని తెలిపారు. ఈ వ్యాఖ్యలు విన్న స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలు, బలహీన వర్గాలపై ఫైనాన్సర్ల ఈ తరహా అక్రమ ఆగడాలు సహించరాదని కాలనీ వాసులు పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా, చట్ట నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇళ్లలోకి చొరబడి సామాన్లు ఎత్తుకెళ్లడం నేరమని వారు స్పష్టం చేశారు. ఫైనాన్స్ సంస్థల వసూళ్లపై అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు బాధితులు సిద్ధమవుతుండగా, పిన్ కేర్ ఫైనాన్స్ సంస్థపై కేసు నమోదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఫైనాన్సర్ల దౌర్జన్యాలపై ప్రభుత్వం, పోలీసులు తక్షణమే స్పందించి పేద ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దేవస్థానాల ఈవో రజిని కుమారికు సన్మానం

**పెనుబల్లి, జనవరి 30, ప్రభాతవార్త:**



పెనుబల్లి మండలంలో గల నీలాద్రిశ్వర స్వామి దేవస్థానంలో ఈవోగా పనిచేస్తున్న రజిని కుమారి ని శ్రీ భ్రమరాంబికా సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది . ఈ వో రజిని కుమారి పాల్వంచ పెద్దమ్మ గుడి కొత్తగూడెం గణేష్ టెంపుల్, నీలాద్రిశ్వర స్వామి దేవస్థానానికి ఈవో గా పని చేస్తూ విశేష ప్రజాదరణ పొందినందుకుగాను ప్రభుత్వం వారు గుర్తించి జనవరి 26వ తారీకు కలెక్టర్ చేతులు మీదుగా జిల్లా ఉత్తమ ఈవో అవార్డును పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని భ్రమరాంబికా సేవా సమితి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ గోదా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నీలాద్రి ఈశ్వర స్వామి సన్నిధి నందు ఈవో రజిని కుమార్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చీకటి చిన్న నరసింహ రావు, అర్చకులు విజయకుమార్, భ్రమరాంబిక సేవ సమితి సభ్యులు కొత్తపల్లి కృష్ణయ్య, శివారెడ్డి, అర్వపల్లి రమాదేవి, రాధిక, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సత్తుపల్లిలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు...

**సత్తుపల్లి జనవరి30 ప్రభాతవార్త:**




జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు శుక్రవారం సత్తుపల్లి లోవాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ సత్తుపల్లి మండల పట్టణ ఆర్యవైశ్య సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణపూలమాలవేసిఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వందనపు సత్యనారాయణ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన అహింస మార్గాన్ని అనుసరిస్తూ ప్రజలంతా సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షులు వివన్ కాటేపల్లి దుర్గారావు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ వివన్ పోలిశెట్టి శివకుమార్, రీజియన్ చైర్పర్సన్ బి ఎన్ పోకూరి కృష్ణ ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యుడువనమా నరేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ కొత్తూరుఉమామహేశ్వరరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మాజీ కౌన్సిలర్ మల్లూరు అంకమరాజు, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు దోసపాటి ప్రసాద్, కిరాణా మర్చంట్ అధ్యక్షులు నడిపల్లి లక్షీ ్మనారాయణ, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పెనుగొండ రమేష్, గుండు ఉమామహేశ్వరరావు, కొత్తూరు కోటేశ్వరరావు అనుమోతు సుబ్బారావు, సూరంపల్లి ఫణి కుమార్, కాకర్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.

# నేను నాయకుడిని కాను.. సేవకుడిని..

**- పదో వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకుడు పెద్ద బోయిన**

**- నన్ను ఆశీర్వదిస్తే 11 వార్డు అభివృద్ధి చేస్తా కిష్టంశెట్టి**

**కల్లూరు, జనవరి 30, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో 10, 11 వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని 10వ వార్డ్ కౌన్సిలర్ పెద్దబోయన లక్షీ ్మ నరసింహారావు, 11వ వార్డ్ కౌన్సిలర్ కిస్టంశెట్టి లక్ష్మి, ఏడుకొండలు అభ్యర్థించారు. శుక్రవారం పుల్లయ్య బంజర గ్రామంలో పెద్దబోయిన లక్ష్మీ నరసింహారావు నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 10వ వార్డు కౌన్సిలర్ గా పెద్దబోయన లక్ష్మీ నరసింహారావు పోటీ చేయడం జరుగుతుందని తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల మీదనే దృష్టి కేంద్రీకరించి వారి క్షేమాభివృద్ధి కొరకు పనిచేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా వారి పక్షాన నిలబడి వారిని ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా లక్షల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలు పుల్లయ్యబంజర, లోకారం గ్రామాల్లో చేశాయని ఇంకా ముందున్న కాలములో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాల కాలంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని వారు ఆరోపించారు. అధికార పార్టీలో ఉన్న మేము ఏనాడు గ్రామాల్లో కేసులు పెట్టు ఎవరిని ఇబ్బంది పెట్టలేదని అన్నారు. కేసులు పెట్టి ఇబ్బంది పెట్టే పరిస్థితి మా పాలసీ కాదని మంచి చేయడమే తప్ప చెడు చేయడం అనేది లేదని అన్నారు.



# పౌరహక్కులపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### కూసుమంచి తహసీల్దార్ రవికుమార్

*కూసుమంచి, జనవరి 30 (ప్రభాతవార్త) :*
రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కూసుమంచి తహసీల్దార్ రవికుమార్ అన్నారు. గైగొళ్లపల్లి గ్రామంలోని దళితవాడలో (ఎస్సీ కాలనీ) శుక్రవారం పౌర హక్కుల దినోత్సవ



అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేసేందుకు అధికార యంత్రాంగం ఉంటుందని అన్నారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు తమ హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పౌరులందరికీ రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందన్నారు. ఒకరు ఇంకొకరిపై వివక్ష చూపితే చట్టారీత్యా నేరం అవుతుందన్నారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ఎస్ఐ దివ్య, ఆర్ఐ జ్యోతి, సర్పంచ్ బాదావత్ అనూషసైదులు, ఉపసర్పంచ్ జిల్లా లింగయ్య, వార్డు మెంబర్ గుండెపంగు మల్లేష్, కూసుమంచి మండలకేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్, బాలుర హాస్టల్ వార్డెన్ వెంకటరెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సీఎం కప్ క్రీడాపోటీలు ప్రారంభం..

*కూసుమంచి, జనవరి30 (ప్రభాతవార్త) :*
కూసుమంచి మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ హైస్కూల్ మైదానంలో సీఎంకప్ 202526 పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైనాయి. ఈ పోటీలను కూసుమంచి ఎంపీడీవో టీ జశ్వంత్ కుమార్, ఎంఈవో రాయల వీరస్వామి, కూసుమంచి సర్పంచ్ కొండా క్రిష్ణవేణి, ఇతర గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు హాజరై ప్రారంభించారు. ఈ పోటీలను ఉద్దేశించి ఎంపీడీవో జశ్వంత్ కుమార్ మాట్లాడుతూ నేడు (శుక్రవారం) రేపు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాలలో ఉన్న విద్యార్థులు, యువతనుంచి ప్రపంచస్థాయి క్రీడాకారులను తయారు చేయడంకోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఈ సీఎం కప్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల దక్షి ణకొరియా దేశంలో పర్యటించి, హైదరాబాద్ కేంద్రంగా చేసిన ఆసక్తికరమైన విషయాలను ఎంపీడీవో ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ప్రస్తావించారు. కేవలం 5కోట్ల జనాభా ఉన్న దక్షి ణ కొరియాదేశం 32మెడల్స్ సాధిస్తే...147 కోట్లు జనాభా ఉన్న మనదేశంలోని యువత క్రీడారంగంలో ఎన్ని మెడల్స్ సాధించాలి అన్న మాటలను గుర్తుచేశారు. అందుకే గ్రామాలనుంచి క్రీడాకారులను గుర్తించేందుకోసమే ఈ కప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా వాలీబాల్, అథ్లెటిక్స్, ఖోఖో, కబడ్డీ అంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలు గ్రామస్థాయి నుంచి, మండల,జిల్లా, రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిలలో పాల్గొనేవిధంగా ప్రతిభ ఉన్న క్రీడాకారులను తయారు చేయడానికి దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు ఎంఈవో, కూసుమంచి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి, ఎస్సై దివ్య, కూసుమంచి సర్పంచ్ కొండా క్రిష్ణవేణి, పరిసర గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, యువత, పీడీలు, పీఈటీలు, పలు పంచాయతీల కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి క్రీడాకారులుగా రాణించాలి

### ఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి

*నేలకొండపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:*
గ్రామీణ స్థాయి క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. 2025 26 సీఎం కప్ నేలకొండపల్లి మండల స్థాయి క్రీడా పోటీలను శుక్రవారం




బోదులబడ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ నందు స్థానిక మండల తహసిల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ క్రీడా పోటీల వలన క్రీడాకారుల మధ్య పరస్పరం ఐకమత్యం పెరుగుతుందన్నారు. క్రీడాకారులలో దేహదారుడ్యయం పెంపొందుతుందని చెప్పారు. క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదిగి తద్వారా మండలాన్ని ఆదర్శంగా నిలపాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసిల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, స్థానిక ఎస్సై పి. సంతోష్, ఎంఈఓ బి.చలపతిరావు, బోదులబండ గ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జున, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం నిర్మల, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, వివిధ గ్రామాల సర్పంచ్ లు, పిఎంఆర్ ట్రస్ట్ ప్రతినిధి ప్రగతి, వివిధ పాఠశాలల పీడీలు, పిఈటి లు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీ పరిశీలించిన ఏఓ వాణి..

*కూసుమంచి, జనవరి 30 (ప్రభాతవార్త) :*
కూసుమంచి మండలంలోని చేగొమ్మ సొసైటీలో ఫెర్టిలైజర్స్ బుకింగ్ యాప్ ద్వారా జరుగుతున్న యూరియా సరఫరాను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడున్న రైతులతో శుక్రవారం యాప్ పని విధానాన్ని గురించి చర్చించగా వారు యాప్ వాడకం సౌకర్యవంతంగా ఉందని క్యూలో వేచి ఉండే సమస్య కూడా లేదని ఇంటి వద్ద నుండి బుక్ చేసుకోవడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు. అనంతరం పోచారం గ్రామంలోని కాండం కుళ్ళు సోకిన వరి పంటను పరిశీలించి రైతులకు నివారణ చర్యల గురించి తెలిపారు. అనంతరం పోచారం గ్రామంలోని రైతులకు యూరియా బుకింగ్ యాప్ పై అవగాహన కల్పించారు. తదుపరి పెరిక సింగారం గ్రామంలో రైతులకు యూరియా బుకింగ్ యాప్ గురించి అవగాహన కల్పించి ఏ విధంగా బుక్ చేసుకోవాలి అని వారికి తెలియజేశారు. అనంతరం కూసుమంచిలోని రైతు వేదికలో జాతీయ ఆహార భద్రత పథకం కింద రాయితీలో ఇచ్చిన కంది పంటకు సంబంధించి వేప నూనె, పురుగుమందులను 100శాతం రాయితీతో రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రవికుమార్ ,సాయిరాం, నవీన్, జానీ బాబా, రైతులు పాల్గొన్నారు.



# కార్యకర్తకు అండగా రాజారం బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు...

*తిరుమలాయపాలెం, జనవరి 30(ప్రభావ వార్త)*
తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మందుల యల్లయ్య తండ్రి రామచంద్రు దశదిన ఖర్చుల నిమిత్తం బి.ఆర్.ఎస్ పార్టీ రాజారం గ్రామ శాఖ తరపున రూ.22,500/వేలు అందించారు. ఈ సందర్భంగా యల్లయ్య కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.






# పిండిప్రోలులో ఘనంగా సీఎం కప్ రెండవ ఎడిషన్ ప్రారంభించిన ఎంపీడీవో,ఎంఈఓ

**క్రీడలతోనే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం..**

**ఎంపీడీవో సిలార్ సాహెబ్యువతలో క్రమశిక్షణ, ఆరోగ్యం పెంపొందించడంలో సీఎం కప్ కీలకం..**

**ఎంఈఓ శ్రీనివాస్క్రీడలతో క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు**

### గ్రామీణ యువతకు సీఎం కప్ పెద్ద వేదిక

*తిరుమలాయపాలెం,జనవరి 30(ప్రభాత వార్త)*
గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్ పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని తిరుమలాయపాలెం మండల ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ అన్నారు. మండల స్థాయిలో నిర్వహిస్తున్న సీఎం కప్ రెండవ ఎడిషన్ క్రీడా పోటీలు పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఈఓ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో సిలార్ సాహెబ్ మాట్లాడుతూ..క్రీడలు కేవలం వినోదానికే పరిమితం కావని, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, నాయకత్వ



లక్షణాలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని, అప్పుడే విద్యార్థులు సంపూర్ణ వ్యక్తిత్వంతో ఎదుగుతారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి చేరిన అనేక మంది క్రీడాకారులు సీఎం కప్ లాంటి పోటీల ద్వారానే వెలుగులోకి వచ్చారని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ..నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లు, టీవీలకే పరిమితమవుతున్నారని, అలాంటి పరిస్థితుల్లో సీఎం కప్ క్రీడలు యువతను మైదానాల వైపు మళ్లించే గొప్ప ప్రయత్నమన్నారు. క్రీడల ద్వారా శరీరం దృఢంగా తయారవుతుందని, అలాగే పోటీ భావన, ఓటమిని స్వీకరించే ధైర్యం, విజయంలో వినయం వంటి విలువలు అలవడతాయని చెప్పారు. ప్రభుత్వం సీఎం కప్ ద్వారా గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు విస్తృత అవకాశాలు కల్పిస్తోందని, ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. చదువు,క్రీడలు రెండింటిలోనూ రాణించినప్పుడే భవిష్యత్తులో మంచి పౌరులుగా సమాజానికి సేవ చేయగలుగుతామని పేర్కొన్నారు. పిండిప్రోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త ఉపసర్పంచ్ చామకూర రాజు వార్డు సభ్యులు పప్పుల ఉపేందర్ మాజీ సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు పిండిప్రోలు జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామవరపు బాబు పీడీ లు ఎస్ సుజాత పి కవిత పాపారావు చంద్రకళ రాజేశ్వరి సైదులు రాజు సైదులు ఉపాధ్యాయులు తులసి ఎంబీఎన్ జ్యోతి పంచాయతీ కార్యదర్శి రాము పాల్గొన్నారు.

# ఖమ్మం పర్యాటక భవిష్యత్తుకు దిశానిర్దేశం

**ఖిల్లా రోప్‌వే పనులపై మంత్రి తుమ్మల ఫోకస్**

**మంత్రి తుమ్మల తో భేటీ అయిన రోప్ వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సీ.ఈ.ఓ రంజిత్ పక్రాసీ**

**పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, కమీషనర్ వల్లూరి క్రాంతి...**

**మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య తో ఫోన్ లో మాట్లాడిన మంత్రి తుమ్మల**

**రోప్ వే నిర్మాణం కోసం నిధులు విడుదల చేసి పనులు వేగవంతం అయ్యేలా చొరవ తీసుకోవాలని కోరిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం పర్యాటక రంగంలో మకుటంలా ఖిల్లా రోప్ వే నిర్మాణం**

**మంత్రి తుమ్మల..**



**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:**
ఖమ్మం పర్యాటక రంగాన్ని కొత్త మలుపు తిప్పే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా భావిస్తున్న చారిత్రక ఖిల్లా రోప్‌వే నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగరానికి పర్యాటక కేంద్రంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో రోప్‌వే నిర్మాణ బాధ్యతలు చేపట్టిన రోప్‌వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సీఈఓ రంజిత్ పక్రాసీ మంత్రి తుమ్మలతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఖిల్లా రోప్‌వే నిర్మాణ పనుల పురోగతి, ఇప్పటివరకు పూర్తైన దశలు, భవిష్యత్తు కార్యాచరణపై విస్తృతంగా చర్చ జరిగింది.....

### పనుల స్థితిగతులపై సమీక్ష

రోప్‌వే నిర్మాణ పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో సీఈఓ రంజిత్ పక్రాసీ మంత్రి తుమ్మలకు సవివరంగా వివరించారు. భూసేకరణ, సాంకేతిక అంశాలు, నిర్మాణ పనుల షెడ్యూల్‌పై సమగ్ర నివేదిక సమర్పించారు. పనులు మరింత వేగంగా సాగేందుకు అవసరమైన అంశాలను మంత్రి తుమ్మల అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు టూరిజం కమిషనర్ వల్లూరి క్రాంతితో ఫోన్‌లో మాట్లాడారు. ఖిల్లా రోప్‌వే నిర్మాణానికి అవసరమైన నిధులను వెంటనే విడుదల చేసి, పనులు ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు.....ఖమ్మం మున్సిపల్ కమిషనర్‌కు స్పష్టమైన ఆదేశాలు ఖిల్లా రోప్‌వే నిర్మాణ పనులు పునాది స్థాయిలో వేగవంతం అయ్యేలా చూడాలని ఖమ్మం మున్సిపల్ కమిషనర్ కు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. రోప్‌వే కంపెనీ ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ చిన్నచిన్న సమస్యలు కూడా వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఎక్కడా పనులు ఆగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.......

### ఖమ్మం పర్యాటకానికి కీలక ప్రాజెక్టు

చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఖమ్మం ఖిల్లా ప్రాంతానికి రోప్‌వే నిర్మాణం పూర్తయితే పర్యాటక రంగంలో కొత్త అధ్యాయం మొదలవుతుందని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు. రోప్‌వే ద్వారా ఖిల్లా ప్రాంతాన్ని సందర్శించే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని, దీంతో ఖమ్మం నగర ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతం లభిస్తుందని తెలిపారు. ఖమ్మం పర్యాటక రంగంలో మకుటంలా నిలిచే ఈ రోప్‌వే నిర్మాణానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను ప్రభుత్వ పరంగా అందిస్తామని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. రోప్‌వే కంపెనీ సీఈఓ రంజిత్ పక్రాసీకి పూర్తి భరోసా కల్పిస్తూ, పనులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా ప్రభుత్వ యంత్రాంగం అంతా కలిసి పనిచేస్తుందని తెలిపారు. ఖిల్లా రోప్‌వే ప్రాజెక్టు పూర్తయితే పర్యాటకుల సంఖ్య పెరగడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. హోటళ్లు, రవాణా, గైడ్ సేవలు తదితర రంగాలకు డిమాండ్ పెరిగే అవకాశముందని చెబుతున్నారు. ఖమ్మం నగరాన్ని పర్యాటక పటంలో ప్రత్యేకంగా నిలబెట్టే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఖిల్లా రోప్‌వే ప్రాజెక్టు భవిష్యత్తులో జిల్లాకు కీలక ఆర్థిక వనరుగామారుతుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహాత్మా గాంధీ స్ఫూర్తితో కుష్ఠువ్యాధిని నిర్మూలిద్దాం

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం వైద్య విభాగం, జనవరి 30(ప్రభాతవార్త)**
మహాత్మా గాంధీ స్ఫూర్తితో కుష్ఠువ్యాధి ని నిర్మూలిద్దామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీకి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కుష్ఠువ్యాధి నిర్మూలనలో మహాత్మా గాంధీ స్ఫూర్తిని సామాజికంగా మనం కొనసాగించాలని, స్వాతంత్రానికి పూర్వమే కుష్ఠువ్యాధి యొక్క తీవ్రతను అర్థం చేసుకొని, ఈ భయంకరమైన సామాజిక రుగ్మత నుండి కుష్ఠువ్యాధి గ్రస్తులను కాపడి, వారికి ప్రేమ, ఆత్మీయత అందించారని, వారి రోగాన్ని నయం చేయడానికి స్వయంగా ముందుకు వచ్చి సబర్మతి ఆశ్రమంలోనే సదుపాయాలు కల్పించి వారిని పట్టుకొని, వారి కాళ్లకు, చేతులకు స్వయంగా కట్లుకట్టి సేవలుచేశారని, కాబట్టి మనం మహాత్మా గాంధీగారు ఇచ్చిన స్ఫూర్తితో కుష్ఠువ్యాధిగ్రస్తులను ప్రేమ, కరుణ, ఆత్మీయతతో వైద్య సేవలు అందించి కుష్ఠువ్యాధిని నిర్మూలిస్తానని ప్రతిజ్ఞ చేద్దామన్నారు. కుష్ఠువ్యాధిని ముందుగా గుర్తించడం వల్ల వంద శాతం నయం చేయవచ్చని, ఇప్పుడు మంచి మందులను ఉచితంగా అందిస్తున్నామని, జిల్లాలో స్పర్ష్ ప్రోగ్రాంను ఎ.ఎన్.లు, ఆశ కార్యకర్తలు ఇంటింటికి సర్వే చేసి, కొత్త కేసులను గుర్తించి, డాక్టర్ల ద్వారా వెంటనే ట్రీట్మెంట్ మొదలుపెట్టాలని, కుష్ఠురహిత సమాజంను , జిల్లాను , దేశాన్ని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లాలో 22 కొత్త కేసులను గుర్తించి చికిత్స మొదలు పెట్టామని, కుష్ఠువ్యాధి నిర్మూలనకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఆక్షన్ ప్లాన్ ప్రకారం కుష్ఠువ్యాధి నిర్మూలనకు క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు తెలిపారు. డిసెంబర్ నెలలో జిల్లాలో ఎల్.సి.డి.సి. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి 14,19408 మందిని కవర్ చేశామని, మిగిలిన 1,26, 696 మందిని ఈ స్పర్ష్ ( స్లాక్ ) పక్షోత్సవాల్లో పూర్తిగా కవర్ చేస్తామని, లెప్రసీ అంతం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పంతం అని, కుష్ఠువ్యాధి "మైకో బ్యాక్టీరియం లెప్రెఖి అనే బ్యాక్టీరియా వలన వచ్చే అతి సామాన్యమైన వ్యాధి. కుష్టువ్యాధి చర్మానికి, నరాలకు సోకుతుంది. చాలా నెమ్మదిగా పెరిగి, వ్యాధి లక్షణాలు బహిర్గతం కావటానికి (ఇంక్యుబేషన్ కాలం) సగటున 3 సంవత్సరముల వరకు పడుతుంది. కుష్ఠువ్యాధి ఎవరికైనా రావచ్చును. దీనికి వయస్సు, లింగబేధం లేదు. కుష్టువ్యాధి వంశ పారంపర్యం కాదు. శావం పాపం అంతకన్నా కాదు. కుష్ఠువ్యాధి యం.డి.టి. (బహుళ ఔషధ చికిత్స) తో 6 నెలల నుండి 12 నెలలో పూర్తిగా నయం అవుతుంది. కుష్ఠు రోగులు పూర్తి సామాజిక జీవితం గడపవచ్చును అని జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. చందు నాయక్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. వేణుమాధవ రావు, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్ గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. అరుణాదేవి, పి.ఎం.ఓ. బి. భోజ, ఫిజియోతెరపిస్ట్ జి. భద్రు, డెమో వి. సుబ్రహ్మణ్యం, హెచ్.ఈ.ఈ.ఓ. రవికుమార్, హెల్త్ ఎడుకేటర్లు అన్వర్, శారద, ఖాదర్ బీ, మురళి, సత్యనారాయణ, వేణు, ప్రగతి, కృష్ణ, సతీష్ యాదవ్, రఘురాం, రవిక్రాంత్, శశి, కృష్ణమోహన్, స్వప్న మాధురి, దుర్గ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ గారి ఆధ్వర్యంలో కుష్ఠువ్యాధి నిర్మూలన కోసం అందరం పాటుపడుదాం అని ప్రతిజ్ఞ చేశారు.



## పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుడదు

**విద్యార్థులు భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలి...**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 30 ప్రభాతవార్త:**
విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగటానికి ఇప్పటి నుంచే కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్లో సోహన్ అకాడమీ మరియు విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన "మీట్ ద కలెక్టర్" కార్యక్రమంలో మాట్లాడుతూ... విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా వారి చుట్టూ ఉండే అనేక రకాల సమస్యలకు సాంకేతికత ఆధారంగా పరిష్కారాలు కనుగొనాలని, ఆ పరిష్కారాలు ఆచరణ యోగ్యంగా ఉండి ఎవరైనా స్వల్ప పెట్టుబడితో తయారు చేసుకునే విధంగా ఉండాలని సూచించారు. ఇలా తయారు చేసే క్రమంలోనే శాస్త్రవేత్తలు ఆవిర్భవిస్తారని, వారే దేశ ప్రజల ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపగలుగుతారని పిల్లలకు ఉద్బోధించారు. పిల్లలు తయారు చేసిన వివిధ రకాల రోబోటిక్ ఎగ్జిబిట్లను పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. రైతులు పంటలు పండించడానికి ఎదుర్కొనే సమస్యలు, ఇళ్లలో కోతుల సమస్యలు, దొంగల నుండి ఇంటిని రక్షి ంచుకోవడానికే అవసరమైన వ్యవస్థలు, ఇటువంటి నిత్య జీవిత సమస్యలకు ఆచరణ యోగ్యమైన పరిష్కారాలు కనుగొనాలని పిల్లలకు తెలిపారు. సోహన్ అకాడమీ వారు జిల్లాలోని గుర్తించిన 13 పీఎం శ్రీ పాఠశాలల్లో వర్క్ షాప్ లు నిర్వహించి పిల్లలకు రోబోటిక్స్ పై అవగాహన కల్పించడం నిజంగా అభినందనీయమని అన్నారు. సోహన్ అకాడమీ డైరెక్టర్ సహదేవ్ మాట్లాడుతూ ఇప్పటివరకు 32 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశామని, కానీ భద్రాద్రి జిల్లాలో లభించిన ఆదరణ ఏ జిల్లాలోనూ లభించలేదని దీనికి కారణమైన కలెక్టర్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి మాట్లాడుతూ అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకంలో భాగంగా పీఎం శ్రీ పాఠశాలలకు అందించిన పరికరాలను ఎలా వినియోగించాలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు కూడా అవగాహన కల్పించిన సోహన్ అకాడమీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరచిన పాఠశాలలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ నాగరాజ శేఖర్, సమ్మెళిత విద్యా కోఆర్డినేటర్ ఎస్కే సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, సోహన్ అకాడమీ ఫౌండర్ డైరెక్టర్ సహదేవ్, మరియు వారి బృందం తో పాటు ఎన్నిక చేసిన 13 పీఎం శ్రీ పాఠశాల నుండి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమ్మక్కసారలమ్మలను దర్శించుకున్న జిల్లా ఎస్పీ



**కొత్తగూడెం క్రైమ్, జనవరి 30 ప్రభాతవార్త:**
సమ్మక్కసారలమ్మ జాతర సందర్భంగా జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం గద్దెలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు. సమ్మక్క సారలమ్మ గద్దెలను ఎస్పీ దర్శించుకున్నారు. గద్దెల దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేసిన బందోబస్తును పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న అధికారులు, సిబ్బందికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి వెంకన్నబాబు, సీఐ సురేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ క్రీడా పోటీలు.

**మండల కేంద్రమైన ఏన్కూరులో మండల స్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం.**

**మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి భాగ్యశ్రీ.**

*ఏన్కూరు,జనవరి 30, ప్రభాత వార్త :*

గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి భాగ్యశ్రీ తెలిపారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని తెలంగాణ రాష్ట్రగురు కుల బాలుర పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న సెకండ్ ఎడిషన్ సీఎం కప్ 2025..2026 క్రీడా పోటీల లో భాగంగా..మండల స్థాయి క్రీడా పోటీలను భాగ్యశ్రీ ప్రారంభించారు.ముం దుగా జాతీయ జెండాను ఆమె ఆవిష్కరించారు.అనంతరం తెలంగాణరాష్ట్ర గురుకుల బాలుర పాఠశాలలో వాలీబాల్..ఖోఖో..కబడ్డీ..అథ్లెటిక్స్ పోటీలను ఎంపీడీవో భాగ్యశ్రీ.. తహసిల్దార్ శేషగిరిరావు..మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి..తదితరులు క్రీడలను ప్రారంభించారు.క్రీడాకారులను అధికారులు.. ప్రధానోపాధ్యాయులు..పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో భాగ్యశ్రీ మాట్లాడుతూ...పల్లెలోని యువత..విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని..దీనివలన శారీరక దృఢత్వంతో పాటు..వ్యక్తిత్వ వికాసం కూడా లభిస్తుందన్నారు.అలాగే తాము ఎంచుకున్న క్రీడల్లో కష్టపడి రాణిస్తే పల్లె స్థాయి నుండి..ప్రపంచ స్థాయి ఛాంపియన్లుగా ఎ దగవచ్చు అని ఆమె అన్నా రు.సీఎం కప్ క్రీడల ద్వారా ప్రభుత్వం యువతకు విద్యార్థులకు క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికను కల్పించిందని ఆ మె అన్నారు.మండల స్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లా పోటీలకు ఎంపిక చేస్తారని..అక్కడ ప్రతిభ చూపితే రాష్ట్రస్థాయిలో అవకాశం కల్పిస్తారని ఆమె వెల్లడించారు.గ్రామీణ క్రీడాకారులకు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు సీఎం క ప్ చక్కటి వేదిక అవుతుందని కావున సద్వినియోగం చేసుకుని సత్తాచాటా లని ఆమె పిలుపునిచ్చారు.క్రీడలతోనే మానసిక ఉల్లాసం సాధ్యమవుతుంద ని..ఆటలలో గెలుపు ఓటములు సహజమని..క్రీడా స్ఫూర్తితో ఆటలాడాలని క్రీడాకారులకు సూచించారు.ఈ పోటీలు ఈరోజు..మరియు రేపు..రెండు రో జులు పాటు నిర్వహించడం జరుగుతుందని ఆమె అన్నారు.అదే విధంగా మండల తహసి ల్దార్ శేషగిరిరావు..మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత..విద్యార్థులలో క్రీడా ప్రతిభకు అపార అవకా శాలు ఉన్నాయని అన్నారు.విద్యార్థులు క్రీడలను కేవలం పోటీలుగా కాకుం డా..ఆరోగ్యకరమైన జీవన విధానంగా అలవాటు చేసుకోవాలని వారు సూ చించారు.క్రీడల ద్వారా క్రమశి క్షణ..సహనం..జట్టు భావన పెంపొందితాయని వారు అన్నారు.విద్య తో పాటు క్రీడలు సమానంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని..క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని యువత..విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు.క్రీడా పోటీలతో గురుకుల బాలురు పాఠశాల ప్రాంగణం అంత ఉత్సవాభరిత వాతావరణంలో కళకళలాడుతూ క్రీడా సంబరాలకు నిలయంగా మారిందని వారు అన్నారు. ఈకార్యక్రమం లో కన్వీనర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసవి దేవి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్,గురు కుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ వేము రాజు,బాలికల హైస్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ నాయక్,పీ ఈటీలు వి.రమేష్,శా రద,బి.రమేష్,శోభన్,నరసయ్య,వీ రన్న,వీర,సునీల్,ఉపాధ్యాయులు,గ్రామపంచాయతీ కార్యదర్శులు,తదిత రులు పాల్గొన్నారు.





# పశు ఆరోగ్యం..పోషకులు సుభిక్షం

**తూతక్క లింగన్నపేట గ్రామంలో గర్భకోశ వ్యాధి నివారణకు ఉచిత వైద్య శిబిరం.**

**పశు వైద్యాధికారి డాక్టర్ గుమ్మడి సుబ్బారావు.**

*ఏన్కూరు,జనవరి 30, ప్రభాతవార్త :*

పాడి రంగంలో అభివృద్ధి సాధించాలంటే..పశువులు ఆరోగ్యంగా ఉండాలని.. అప్పుడే ఉత్పాదకత పెరిగి రైతు ఆర్థికంగా బలోపేతం అవుతారని ఏన్కూరు పశు వైద్యాధికారి డాక్టర్ గుమ్మడి సుబ్బారావు అన్నారు.మండల పరిధిలోని తూతక్క లింగన్నపేట గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ..పశుసంవర్ధక శాఖ..పశువైద్యశాల డాక్టర్ సుబ్బారావు ఆధ్వర్యంలో పశువులలో సాధారణ ముగా వస్తున్న గర్భకోశ వ్యాధుల చికిత్స నివారణ టీకాల ఉచిత శిబిరాన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ గుగ్గులోతు ప్రవీణ్ ప్రారంభించారు.పాడి పశువు లకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి మందుల పంపిణీని వైద్యాధికారి.. డాక్టర్ సుబ్బారావు..సర్పంచ్ ప్రవీణ్ రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గూగులోతు ప్రవీణ్ మాట్లాడుతూ..ఉచిత పశువైద్య శిబిరాన్ని పాడి రైతులకు..గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.అ నంతరం పశు వైద్యాధికారి డాక్టర్ గుమ్మడి సుబ్బారావు మాట్లాడుతూ..పాడి పశువులలో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు చేయించుకొని సకాలంలో చూడులు కట్టేలా చూసుకోవాలని అన్నారు.లేగ దూడలకు నట్టల నివారణ మందు తాగించుకోవాలని పాడి రైతులకు ఆయన తెలిపారు.ప్రతి పాడి రైతు లు పశువుల్లో యద లక్షణాలను గుర్తించి సరియైన సమయంలో కృత్రిమ గర్భధారణ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు.పశువులకు సాధారణం గా వస్తున్న గర్భకోశ వ్యాధి నివారణకు ప్రభుత్వం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నామా వెం కటే శ్వరరావు,సూపర్వైజర్ శివకృష్ణ,గోపాల మిత్రులు పాపగంటి నాగార్జున, బె ల్లంకొండ రవి,దుంపల జయరాజు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# గ్రామీణ క్రీడాకారులకు చక్కని వేదిక

**3 సీఎం కప్ కారేపల్లిలో సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం**

*కారేపల్లి జనవరి 30 ప్రభాతవార్త*

గ్రామీణ క్రీడాకారులకు చక్కని వేదిక సీఎం కప్ అని విద్యతోపాటు క్రీడలను ఛాలెంజ్గా తీసుకుంటే ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో పాటు నాయకత్వ లక్షణాలు అలవాడతాయని మండల అధికారులు అన్నారు. సింగరేణి (కారేపల్లి) మండల కేంద్రంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ 2026 క్రీడా పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు కొనసాగనున్న కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్ బాల్, యోగా, అథ్లెటిక్స్ పోటీలను ఎంఈఓ జయరాజుతో కలిసి తాసీల్దార్ సురేష్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎస్ఐ బైరు గోపి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు యూనిఫామ్, క్రీడా సామగ్రి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..పల్లెలోని యువత, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని, దీనివల్ల శారీరక దృఢత్వంతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా లభిస్తుందన్నారు. అలాగే తాము ఎంచుకున్న క్రీడల్లో కష్టపడి రాణిస్తే పల్లె స్థాయి నుండి ప్రపంచ స్థాయి ఛాంపియన్లుగా ఎదుగొచ్చన్నారు. సీఎం కప్ క్రీడల ద్వారా ప్రభుత్వం యువతకు, విద్యార్థులకు క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికను కల్పించిందన్నారు.మండల స్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లా పోటీలకు ఎంపిక చేస్తారు. అక్కడా ప్రతిభ చూపితే రాష్ట్ర స్థాయిలో అవకాశం కల్పిస్తారని వెల్లడించారు. గ్రామీణ క్రీడాకారులకు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు సీఎం కప్ చక్కటి వేదిక అవుతుందని కావునా సద్వినియోగం చేసుకుని సత్తా చాటాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రీడలను కేవలం పోటీలుగా కాకుండా, ఆరోగ్యకరమైన జీవన విధానంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, సహనం, జట్టు భావన పెంపొందుతాయన్నారు.



# ఏన్కూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి.

**గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన విలేఖరులు**

*ఏన్కూరు, జనవరి 30, ప్రభాతవార్త :*

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పలువురు నాయకులు..ఉపాధ్యాయులు..విలేఖరులు ఘన నివాళి అర్పించారు.మండల కేంద్రమైన ఏనుకూరులో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పుర స్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న విగ్రహానికి



పాలాభిషే కం చేసి..పూలమాలలు వేసి విలేఖరులు ఘనంగా నివాళులర్పించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ధీరావత్ సందీప్ నాయక్ నేతృత్వంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో విలేఖరులు..నాయకులు పాల్గొన్నారు.అదేవిధంగా మాజీ ఎం పీటీసీ మేడా ధర్మారావు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.వి.ఎ న్.ఎ వాసవి దేవి మాట్లాడుతూ...మహాత్మా గాంధీ దేశ స్వాతంత్రం కోసం చే సిన పోరాటాలను ఆమె గుర్తు చేశారు.మహాత్మా గాంధీజీ బోధించిన సత్యం.. అహింస..సేవా భావాలు నేటి సమాజానికి అత్యంత అవసరమని..ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఆమె పిలుపునిచ్చారు.తన చివరి శ్వాస వరకు సత్యానికే అంకితమైన జీవితాన్నిగడిపిన మహనీయుడు అని నేడు జాతిపిత వర్ధంతి సందర్భంగా ఆయనకు మనస్ఫూర్తిగా నివాళులు అర్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కంభంపాటి శ్రీనివాసరావు,కూరాకుల రామారావు,ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బాల బత్తు ల శివకుమార్,ప్రధాన కార్యదర్శి బి.గోపికృష్ణ,ఇ.అశోక్ రెడ్డి,బి.రమేష్,ఠాగూర్,డి.రాము,నరసింహారావు,కే.చంద్రశేఖర్,ఉపాధ్యాయులు రాఘవరావు, నరసింహారావు,పుల్లయ్య,కస్తూరి,సులోచన,శ్రీరామ్ మూర్తి,భీమ్ సింగ్,రాంబాబు,సేవియా,తదితరులు పాల్గొన్నారు.

# యాప్ ద్వారా రైతులు యూరియాను బుక్ చేసుకోవచ్చు

**రైతులకు సరిపడా యూరియా, సమయం ఆదా**

**కామేపల్లి ఏవో బి.తారా దేవి**

*కామేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:*

యూరియా కొరకు ఫెర్టిలైజర్ యాప్ అమల్లోకి వచ్చిందని కామేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి భూక్య తారా దేవి శుక్రవారం తెలిపారు. యాప్ ద్వారా రైతులు యూరియాను బుక్ చేసుకోవ చ్చని తెలిపారు.రైతులు తమ దగ్గరలో ఉన్న సొసైటీలు,ప్రైవేట్ డీలర్లు వద్ద నుంచి యాప్ ద్వారా యూరియా బ్యాగ్ లు బుక్ చేసుకొని పంటల సాగు కొరకు వినియోగించుకోవచ్చునన్నారు.యాప్ వల్లన రైతులు పంటలకు సరిపడా యూరియా కట్టలు పొందవచ్చు అన్నారు.దీంతో రైతులకు సమయం కూడా కలిసి వస్తుందని తెలిపారు.కామేపల్లి సొసై టీ,కొండాయిగూడెం సొసైటీ, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా ఫెర్టిలైజర్ యాప్ ద్వారా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు.రైతులు కూడా ఆనందాన్ని వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు.సాగు చేస్తున్న పం టల ప్రకారము దఫాల వారీగా మోతాదు ప్రకారం యూరియా కట్టలు పొందవచ్చు అన్నారు.ఈ యొక్క యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకొని తీసుకునే వెసులు బాటు ఉన్నందున అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని వ్యవసాయ శాఖ ద్వారా కోరారు.ఈ కార్య క్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పి.వేదిత,బి.భాస్కర్, జి.దీపక్ రెడ్డి, జీ.ఉష ,బి.జగదీశ్వర్, సొసైటీ సీఈవో గాదె నాగయ్య,సొసైటీ సిబ్బంది,రైతులు భాగం రంగారావు,కొర్ర రాములు,అజ్మీర శంకర్, కిలారు శీను, కిలారు వెంకట నరసయ్య, కిలారు భద్రయ్య, ఆంగోత్ రమేష్ తదిరులు పాల్గొన్నారు.



## స్పర్శ్ లెప్రసీ పై అవగాహన - ప్రతిజ్ఞ

**దుమ్ముగూడెం . ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ వర్ధంతిని



పురస్కరించుకొని జాతీయ కుష్టు నివారణ కార్యక్రమంలో భాగంగా స్పర్శ్ కుష్టు వ్యాధి నివారణ అవగాహన కార్యక్రమాన్ని మరియు ప్రతిజ్ఞను దుమ్ముగూడెం మండలంలోని మూడు పి హెచ్ సి ల పరిధిలో శుక్రవారం నిర్వహించారు మండల పరిధిలోని నరసాపురం దుమ్ముగూడెం పర్ణశాల పి హెచ్ సి ల పరిధిలో ఉన్న గ్రామాల్లో స్పర్శ్ కుష్టు వ్యాధి నిర్మూలన పై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞను చేయించారు మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ఉన్న ఏకలవ్య లక్ష్మీ నగరం



గ్రామంలో ఉన్న కే రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞను చేయించారు కె రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో దుమ్ముగూడెం పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ రుక్మాకర్ రెడ్డి మాట్లాడుతూ శరీరంపై రాగి రంగుమచ్చలు ఉండి స్పర్శ లేకుండా ఉంటే వెంటనే సమీపంలో ఉన్న పి హెచ్ సి ని సందర్శించి పరీక్షలు చేయించుకోవాలన్నారు పరిసరాలు పరిశుభ్రం తో పాటు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తరచూ దోమతెరలు వినియోగించుకోవాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్ఎం సావిత్రి పలువురు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌పై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

**- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** సిట్ విచారణ పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం పై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరంలో శుక్రవారం ఆ పార్టీ నాయకులు రాస్తారోకో ధర్నాను నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ప్రస్తుత ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపట్టిందని వాటిని మానుకోవాలని అన్నారు సిట్ విచారణ పేరుతో కెసిఆర్ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలనుకుని చూస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ కు ప్రజలు బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి కెసిఆర్ పై లేనిపోని ఆరోపణలు



చేస్తూ పబ్బం గడుపుతోందని వారు విమర్శించారు ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కో కన్వీనర్ కనితి రాముడు ఎండి జానీ పాషా పలువురు సర్పంచ్ లు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి రోజున నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం

- శోక దినోత్సవం నాడు నెలకొన్న అసాధారణ సంఘటన
- తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల్లో బతుకమ్మ కార్యక్రమ నిర్వహణ
- సాంస్కృతిక, ధార్మిక, చట్టపరమైన మార్గదర్శకాలకు విరుద్ధంగా అనుచిత సంఘటనకు ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయా ?

**అన్నపురెడ్డిపల్లి,జనవరి 30,ప్రభాతవార్త:** జాతీయ శోక దినంగా గుర్తించబడిన గాంధీ వర్ధంతి రోజున బతుకమ్మ జరుపుకోన్న అనుచిత సంఘటన అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నెలకొంది. సాధారణంగా గాంధీ వర్ధంతి రోజున మహాత్మగాంధీ మరణాన్ని ప్రజలందరు జ్ఞాపకం తెచ్చుకుంటారు. కానీ తెలంగాణ ప్రభుత్వ నియమాస్థతకు భంగకలిగించిన విధంగా మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలురు గురుకుల కళాశాల్లో దుఃఖ దినమున జరుపుకొన్న అసాధారణ సంఘటైన బతుకమ్మ సంబరాలు కార్యక్రమం ఉంది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలరాజు, అధ్యాపకులు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.సాంస్కృతిక, ధార్మిక, చట్టపరమైన మార్గదర్శకాలకు విరుద్ధంగా సందర్భం లేకుండా నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం.పలు అనుమానాలకు దారి తీస్తూ... అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మట్టితో మనిషికున్న బంధాన్ని చాటుతూ గౌరీ దేవిని ప్రతీకాత్మకంగా పూజించే. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక పండుగైన బతుకమ్మను తెలంగాణలో ప్రతి ఏటా భాద్రపద





అమావాస్యను మొదలుకొని.ఒక్కొక్క రోజు ఒక్కొక రకం బతుకమ్మతో మహిళలు,ఆడపిల్లలు తొమ్మిది రోజులపాటు పూజించుకొని.ఆశ్వయుజ శుక్ల అష్టమి రోజున బతుకమ్మ పండగను ముగించుకుంటారు. అయితే షహీద్ దివసం రోజున సాంఘిక సంక్షేమ శాఖ నియమాల ప్రకారం జాతీయ దుఃఖ దినాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిషిద్ధమైనప్పటికీ... సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల్లో బతుకమ్మ కార్యక్రమ నిర్వహణ వెనుక అంతర్యం ఏమిటి ?.ప్రభుత్వ ఆదేశాలతో సంస్కృతిక శాఖ మార్గదర్శకాలు ఏమైనా ఉన్నాయా ?.అన్న పలు ప్రశ్నలకు తావుకల్పిస్తూ తెలంగాణ హిందూ సాంప్రదాయ సాంస్కృతిక విధానాలకు వివాదాస్పద పరిణామంగా కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల కార్యక్రమం ఉందని .మండలంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. జాతీయ శోక దినోత్సవం రోజున బతుకమ్మ కార్యాచరణకు కారకులైన వారిపై తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు దర్యాప్తు చేపట్టి. క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పదవీ విరమణ పొందిన ఎంఈఓ సత్యనారాయణకు ఘన సన్మానం

- హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి నాగమణి
- విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయుడికి ఘనంగా వీడ్కోలు పలికిన విద్యార్థులు

**చంద్రుగొండ ప్రభాతవార్త:** పదవీ విరమణ పొందిన ఎంఈవో రేపల్లెవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ( ఎంఈఓ) మహంకాళి సత్యనారాయణ ను ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఘనంగా వీడ్కోలు సన్మానం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని రేపల్లెవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ, మహంకాళి సత్యనారాయణకు పదవీ విరమణ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని సత్యనారాయణ దంపతులకు పూలమాలలు, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఎవరైనా జీవితంలో స్థిరపడాలంటే..



ముగ్గురు కారణమవుతారని. వారిలో మొదటి ఇద్దరు తల్లిదండ్రులు అయితే, మూడో వ్యక్తి గురువే ,అందుకే మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆశ్చర్యదేవోభవ, (గురుదేవోభవ) అంటారు. విద్యాబుద్ధులు చెప్పి తమ ఉన్నతికి కారకులైన ఉపాధ్యాయుడికి విద్యార్థులు ఘనమైన వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా విద్యాశాఖ అధికారి నాగమణి, సైదులు, నాగరాజు, శేఖర్, సతీష్, అన్ని ఉపాధ్యాయ యూనియన్ సంఘాల నాయకులు, జిల్లా, రాష్ట్ర నాయకులు రేపల్లెవాడ సర్పంచ్, వార్డు మెంబర్, పూర్వ విద్యార్థుల కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు భరోసాను అందించాలి



**దుమ్ముగూడెం . ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించాల్సిన రైతు భరోసా ను వెంటనే అందించాలని దుమ్ముగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమరం దామోదర్ రావు డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం డిసెంబర్ నెలలో రైతులకు అందించాల్సిన రైతు భరోసా ను ఇప్పటివరకు అందించకపోవడం వల్ల రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇంకా ప్రభుత్వం కాలయాపన చేయడం సరైన విధానం కాదని ఆయన దుయ్యబట్టారు ఎన్నికల కోడ్ పేరుతో రైతు భరోసాను కాలయాపన చేయడం సరికాదన్నారు తక్షణమే రైతులకు రైతు భరోసా పథకం అమలు చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## టాబ్లెట్ షీట్ కాదు... ఇది వెడ్డింగ్ కార్డు

**- కాబోయే వధూవరులు ఇద్దరూ ఫార్మా రంగం**

**- వినూత్న రీతిలో వివాహ ఆహ్వానం**

జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 30:






కాబోయే వధూవరులు ఇద్దరు ఫార్మా రంగంలో పనిచేస్తూ ఉండడం.. ఇష్టమైన వృత్తి ఒకవైపు, మరోవైపు ఇద్దరి మధ్య అనురాగం కలిపి వినూత్న రీతిలో ఆహ్వానం పలికేందుకు వారు ప్రత్యేకంగా తయారు చేసుకున్న పెళ్లి పత్రిక ప్రజల్లో ఆసక్తిని కలిగిస్తోంది. టాబ్లెట్ షీట్ అనేది మందులను సురక్షితంగా, తేమ, కాంతి నుండి కాపాడుతూ ప్యాక్ చేసే ఒక సాధారణ విధానం. పెళ్లి పత్రికలు అంటే దేవుళ్ల బొమ్మలు, రంగుల డిజైన్లతో అందంగా కనిపిస్తుంటాయి. మండల పరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన ఓ యువకుడు తన పెళ్లి పత్రికను వినూత్నంగా, తాను చేస్తున్న వృత్తికి గౌరవంగా రూపొందించి అందరినీ ఆకట్టుకునే విధంగా రూపొందించాడు. ఆ పెళ్లి పత్రికను చూసిన ప్రతి ఒక్కరూ ముందుగా టాబ్లెట్ షీట్ అని భ్రమ పడేవిధంగా ఉంది. కొద్దిసేపు పరిశీలిస్తే అది ట్యాబ్లెట్ షీట్ కాదు వినూత్నంగా తయారు చేసిన వెడ్డింగ్ కార్డు అని ఆశ్చర్యపోతున్నారు. ఈ వెడ్డింగ్ కార్డ్ ఇప్పుడు సోషల్ మీడియాలో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కాకర్ల గ్రామానికి చెందిన కిన్నెర భాస్కర్, ధనమ్మ దంపతుల కుమారుడు కిన్నెర నవీన్ ఎంబీఏ పూర్తి చేసి మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పనిచేస్తున్నాడు. వేంసూరు మండలం కందుకూరు గ్రామానికి చెందిన శిరీషతో వివాహం నిశ్చయమైంది. శిరీష కూడా ఎం.ఫార్మసి పూర్తి చేసి ఫార్మసిస్ట్‌గా పనిచేస్తోంది. వధూవరులిద్దరూ ఫార్మా రంగానికి చెందిన వారు కావడంతో, తమ వివాహ ఆహ్వాన పత్రిక కూడా అదే శైలిలో ఉండాలని ఆలోచన చేశారు. మెడికల్ షీట్ తరహాలోనే దానిపై వధూవరుల పేర్లు, వారి తల్లిదండ్రుల పేర్లు, చిరునామాలు, నిశ్చితార్థ సమయం, స్థలం వివరాలు అన్నీ ఉండేలా బంధువు మిత్రులను ఆహ్వానం పలికారు. అంతేకాక సాధారణంగా మెడికల్ షీట్ పై మందులకు సంబంధించిన జాగ్రత్తలు, హెచ్చరికలు కూడా ఉంటాయి. దీనికి అనుగుణంగా సరదాగా హెచ్చరిస్తూనే, తమ వివాహానికి రమ్మని ఆహ్వానం పలకడం బంధుమిత్రులను ఆకట్టుకుంటోంది. ఫిబ్రవరి 4న జరగనున్న ఈ వినూత్న వివాహ వెడ్డింగ్ కార్డ్ ఇప్పుడు చర్చనీయాంశమైంది. వివాహ వేడుక సందర్భంగా వృత్తి పట్ల ఉన్న ప్రత్యేకతను చాటుకున్న జంటకు సోషల్ మీడియా వేదికగా ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

# అన్నదానం ప్రశంసనీయం

## - వాసవి క్లబ్ డిస్టిక్ గవర్నర్ చారుగుల్ల శ్రీనివాస్

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30:**

రెండు సంవత్సరాలకొకసారి అంగరంగ వైభవంగా జరిగే మినీ మేడారం జాతర వద్ద మణుగూరు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో వేలాది మందికి అన్నదానం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని వాసవీక్లబ్ వి.106ఏ గవర్నర్ చారుగుల్ల శ్రీనివాస్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మణుగూరు మండలం లోని మినీమేడారం వచ్చే భక్తుల సౌకర్యార్థం, మేడారం వెళ్లే భక్తులకు ఇబ్బందులు తొలిగించేందుకు మూడు రోజుల పాటు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని కేబినెట్ సభ్యులు రేపాక రాజమనోహర్, ఉడతా నగేశకుమార్, సీమకుర్తి రాజమనోహర్, లీలాకృష్ణలతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. 28,29,30 తేదీలలో ఆదివాసీలు అత్యంత అభిమానంతో ఆరాధించే వనదేవతలకు వేలాది మంది భక్తులు వస్తుంటారని అలాంటి వారికి మూడు రోజుల్లో వేల మందికి ఉచిత అన్నదానం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సదుపాయం కల్పించడం గర్వించదగిన విషయం అన్నారు. వేలాది మంది భక్తులు అన్నదానం సద్వినియోగం చేసుకొని మేడారం పయనం అవ్వడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మణుగూరు వాసవీక్లబ్ అధ్యక్షుడు శ్యామ్ ఆధ్వర్యంలో గవర్నర్ చారుగుల్ల శ్రీనివాస్ ను సన్మానించారు. ఈ



కార్యక్రమం మణుగూరు వాసవి క్లబ్, పినపాక నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘాలు, దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి భక్తులకు అన్ని రకాల సేవలు అందించడం హర్షణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు వాసవీక్లబ్ ఉపాధ్యక్షుడు గౌరీ శంకర్, కార్యదర్శి కిశోర్, సూర్యం, జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, ఆర్యవైశ్య సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కత్తిరాము, మణుగూరు వర్తక సంఘం అధ్యక్షుడు, శివ కామేశ్వరి గ్రూప్ డైరెక్టర్స్ దోసపాటి నాగేశ్వరరావు, పిచ్చేశ్వరరావు, రాము, వాసవీక్లబ్ ముఖ్య ప్రతినిధులు బండారు నర్సింహారావు, కడవెండి విశ్వనాధ గుప్తా, దింటకుర్తి బ్రహ్మయ్య, చిట్టూరి శేషు కుమార్, చిత్తలూరీ రమేష్ బాబు, కొల్లూరి మోహన్ రావు, దుగ్గి సతీష్, దర్శి మధు, దోసపాటి రోజా రాణి, పద్మజ, దూపగుంట్ల రమేష్, ఆర్యవైశ్య అశ్వాపురం సంఘ ప్రతినిధులు కోటగిరి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ శ్రీనివాస రెడ్డి ఆశయాలు సాధిద్దాం..

## - సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు మున్నా లక్ష్మి కుమారి

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 30:**

దోపిడీ రహిత సమాజ నిర్మాణమే అమరజీవి కామ్రేడ్ కొల్లు శ్రీనివాసరెడ్డి లక్ష్యమని, వారి ఆశయాలను సాధించే దిశగా కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు మున్నా లక్ష్మి కుమారి అన్నారు. శుక్రవారం మొండికుంటలోని సిపిఐ కార్యాలయం వద్ద కొల్లు శ్రీనివాస్ రెడ్డి విగ్రహానికి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరంసిపిఐ మండల సహాయ కార్యదర్శి కమటం సురేష్ అధ్యక్షతన జరిగిన శ్రీనివాసరెడ్డి 11వ వర్ధంతి సభలోవారు ప్రసంగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు బలమైన ప్రజా పోరాటాలకు నిలువుటద్దం శ్రీనివాసరెడ్డి నిర్మించిన ప్రజా పోరాటాలని శ్రీనివాస్ రెడ్డి ఆశయ సాధన కు కార్యకర్తలు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా



కార్యవర్గ సభ్యులు, కమటం వెంకటేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు రెడ్డి అరుణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, కోడి వెంకన్న, కొడాలి వెంకటేశ్వర రావు, దంతాల జగదీష్, కొల్లు ఆశా కుమారి, పగిడిపల్లి జంపయ్య, కమటం అంజయ్య, మంగళగిరి రమణ, బంధువులు, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధ ప్రయత్నం

## - అడ్డుకొని భగ్నం చేసిన పోలీసులు

## - నిరసన ర్యాలీ నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 30:**



మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు సిట్ నోటీసులు ఇచ్చే ప్రయత్నాన్ని నిరసిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఇచ్చిన పిలుపు మేరకు అశ్వాపురం మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పార్టీ కార్యాలయం నుండి దిష్టిబొమ్మతో ప్రధాన సెంటర్ కు ర్యాలీ గా బయలుదేరుతున్న సందర్భంలో అశ్వాపురం సి ఐ జి అశోక్ రెడ్డి నేతృత్వంలో అక్కడికి చేరుకున్న పోలీసు సిబ్బంది వారిని చుట్టుముట్టి దగ్ధ



ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవటం పట్ల పార్టీ శ్రేణులు ప్రధాన వీధిలో నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ఈ హామీల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రధాన ప్రతిపక్ష నాయకులపై రకరకాల నోటీస్ ల పేరుతో రాజకీయ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందని, ప్రజాస్వామ్యంలో ఇవి సరికావు అని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, సీనియర్ నాయకులు ఈదర సత్యనారాయణ, కందుల కృష్ణార్జున రావు, సూదిరెడ్డి గోపిరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్, నక్కన బోయిన పాపారావు, చుంచు రామ్మూర్తి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చల్లా రాజేష్, గొల్లగూడెం సర్పంచ్ కోండ్రు సోమయ్య, ఆనందపురం సర్పంచ్ ముర్రం సమ్మయ్య, ఉప సర్పంచ్ దేవనబోయిన మహేష్, శివారపు డాక్టర్ బాబు, కడారి వేణు, మందా హుస్సేన్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు గజ్జి లోహిత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# చొప్పకట్లపాలెం గ్రామంలో పశువైద్య శిబిరం

**బోనకల్, ప్రభాతవార్త :**

వైరా పశుగణభివృధి సంస్థ ఆధ్వర్యంలో ఎదకు రాని పశువులు, తిరిగిపోర్లే పశువులు, గర్భకోశ వ్యాధి పశువులు కి 50 పశువులకు చికిత్సలు చేయడంజరిగింది, కృత్రిమ గర్భధారణ మీద రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ శ్రీమతి కాటేపల్లి అశ్విని, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు , సంస్థ సూపర్వైజర్ జావీద్, మొతుకురి వెంకటేశ్వర్లు, గోపాలమిత్ర ప్రవీణ్, బోనకల్ పశువైద్యధికారి ద్రీపు అన్వేష్ పాల్గొనడం జరిగింది.



# ప్రజాస్వామ్య పరిరక్షణ ఆయుధం ఓటు

## - అశ్వాపురం డిటి రాజేశ్వరరావు

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 30:** మిట్టగూడెం గ్రామంలోని



తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల వేదికగా ఓటరు దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మేరా యువభారత్ మరియు పి.యూ.ఎన్ జాగృతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన ఓటర్లకు యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల డిప్యూటీ తహసిల్దార్ ఎం.రాజేశ్వరరావు పాల్గొని ప్రసంగిస్తూ మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం బాధ్యత అని గుర్తు చేశారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా మీ ఓటు హక్కును వినియోగించుకున్నట్లయితే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవచ్చని తెలియజేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించటానికి ఓటు ఒక ఆయుధం అన్నారు. ఈ సందర్భంగా నూతన ఓటర్లను ఇటీవల మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న వారిని అభినందించారు. భారత ప్రభుత్వం ఓటు నమోదును ఇప్పుడు సరళమైనటువంటి మార్గంలో ఆన్లైన్ విధానంలో ఎక్కడి నుంచైనా ఫామ్ నెంబర్ 6 వినియోగించి ఓటు హక్కును పొందవచ్చని తెలియజేశారు. అలాగే సంవత్సరానికి మూడు పర్యాయాలు ఓటు నమోదును లేదా మార్పును చేసుకునే అవకాశాన్ని కల్పించారాని తెలియజేశారు. అనంతరం అవగాహన ర్యాలీ తో పాటు ఓటు లోగో ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవి యువజన సంఘాల సమితి అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్ సహాయ కార్యదర్శి గోగుల చంద్రశేఖర్ జాగృతి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ షారూక్ ఇమ్రాన్, షేక్ హనీఫ్, అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత క్రీడా స్ఫూర్తిని పెంచు కోవాలి

## - ఎంఈఓ టీ.రామ

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**



భద్రాచలం మండలంలో సీఎం కప్ ముగింపు సమావేశం జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి, టీ. రమ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యాన్ని అభివృద్ధి పరచుకోవాలని, క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెంపొందించబడుతుందని మరియు నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని తెలియజేశారు. ఈ రెండు రోజులపాటు జరిగిన క్రీడలకు సహకరించిన భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కృష్ణ, వార్డ్ మెంబర్ శరత్, మండల అభివృద్ధి అధికారి నారాయణ, భద్రాచలం టౌన్ పోలీస్ శాఖ అధికారులకు, గ్రామపంచాయతీ సిబ్బందికి మరియు మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. క్రీడలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎం కప్ క్లస్టర్ ఇంచార్జ్ రమేష్, జగదీష్ కాలనీ ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు రాంబాబు, రమణ, సుజాత, సరిత, ప్రసాద్, జూనియర్ కళాశాల సిబ్బంది శ్రీనివాసరావు, మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భద్రాద్రి దేవస్థానంలో అకౌంట్ అసిస్టెంట్‌కు ఉద్యోగోన్నతి

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు సంబంధించిన కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న బికెవివిఎస్ శ్రీనివాసరావుకు జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగ ఉన్నతి కల్పిస్తూ దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే.దామోదర్ రావు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.